LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,152 | పేజీలు -12 | మంగళవారం - 31 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


# కేసీఆర్ ను గృహ నిర్బంధం చేశారనేది నా అనుమానం

## భవిష్యత్తులో బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలకు రాజకీయంగా అవకాశాలు ఉండవు

రావణుడి వల్లే రాముడి గొప్పతనం ఏమిటో తెలిసింది

అవగాహన లేని వ్యాఖ్యలని, లక్ష్మణ్ ఎలా డాక్టర్ అయ్యారో అర్థం కావడం లేదు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారని అందరూ భావిస్తున్నారని... కానీ, ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారేమో అనేది తన అనుమానం అని అన్నారు. రావణుడి వల్లే రాముడి గొప్పతనం ఏమిటో తెలిసిందని... అలాగే కేసీఆర్ ఉండటం వల్ల తనకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ నేత కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అవి అవగాహన లేని వ్యాఖ్యలని, లక్ష్మణ్ ఎలా డాక్టర్ అయ్యారో అర్థం కావడం లేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినా భౌగోళికంగా గ్యాప్ అలాగే ఉంటుందని, ఈ విషయంలో తెలంగాణను తెలివిగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీట్ల పెంపు విషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అన్నారు. కేంద్రానికి కేవలం ఐదు ఉత్తరాది రాష్ట్రాల సీట్లు సరిపోతాయని, అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీట్ల పెంపులో ఈ వ్యత్యాసం కొనసాగితే భవిష్యత్తులో బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలకు రాజకీయంగా అవకాశాలు ఉండవని, దేశంలో నియంత పోకడలు పెరుగుతాయని సెటైర్లు వేశారు.

# దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన...

## 'సహజీవన జంటలకు' కూడా కుటుంబ హోదా

- భారతదేశ జనాభా లెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం
- 2021లో కోవిడ్ కారణంగా వాయిదా పడిన 16వ జనగణన ప్రక్రియ ఈ ఏడాది ఏప్రిల్ 1న ప్రారంభం
- అధికారులు మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికీ వెళ్లి గృహాల వివరాలు




ఢిల్లీ: భారతదేశ జనాభా లెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. 2021లో కోవిడ్ కారణంగా వాయిదా పడిన 16వ జనగణన ప్రక్రియ ఈ ఏడాది ఏప్రిల్ 1న ప్రారంభం కానుంది. ఈసారి జనాభా లెక్కల్లో మారుతున్న మిగతా..2లో

# క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనసేవలు ప్రారంభించిన తెలంగాణ గవర్నర్



హైదరాబాద్: క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల మొబైల్ వాహన సేవలను మెదక్ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కోరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ప్రిలిమినరీ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాన్ని ఆయన లోక్‌భవన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనంలోని సౌకర్యాలను ఎంపీ రఘునందన్ రావు గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించేందుకు ఈ వాహనం ఉపయోగపడు తుందన్నారు. ఆస్పత్రిలో ఉండే స్క్రీనింగ్ సౌకర్యాలు ఇందులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే.. తగిన చికిత్స ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చన్నారు.



2లో

## 'హేట్ స్పీచ్' బిల్లు ప్రజాస్వామ్య

# గొంతును నొక్కేందుకే: కేటీఆర్

- ఇది ప్రజాస్వామ్య గొంతుకను నొక్కేందుకు ప్రభుత్వం ప్రయోగిస్తున్న ఒక 'క్రూరమైన ఆయుధం'
- వాళ్లను విమర్శించే వారి నోళ్లు మూయించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోంది
- ఈ బిల్లు గనుక చట్టరూపం దాల్చితే, రాజ్యాంగం పౌరులకు కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలకే పెను ముప్పు వాటిల్లుతుంది

## తెలంగాణలో ఈగల్, హైడ్రా తరహాలో

# మరో సరికొత్త వ్యవస్థ...



హైదరాబాద్: ఈగల్, హైడ్రా తరహాలో మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మాదక ద్రవ్యాలను నిరోధించడానికి 'ఈగల్', హైదరాబాద్ నహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల రక్షణ కోసం 'హైడ్రా' అనే వ్యవస్థలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో ఆహార కల్తీ నియంత్రణ కోసం సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, హైడ్రా, ఈగల్ తరహాలో సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామని అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామని తెలిపారు. రైతుల హక్కులను కాపాడేందుకు తాము కనీస మద్దతు ధర చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని వాపోయారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

## తమిళనాడు రాజకీయాల్లో కీలక ఘట్టం..

# నామినేషన్ వేసిన విజయ్



2లో

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ
- ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది
- విజయ్ నామినేషన్ కార్యక్రమానికి ఊహించని రీతిలో ప్రజా స్పందన

## రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో పవన్ కల్యాణ్ వంటి

# నేతల పాత్ర కీలకం

- ఆయన తోడ్పాటుతో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళతాం
- గత 20 నెలల పాలన ఒక నిదర్శనం
- పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయం



అమరావతి: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న మిగతా..2లో

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది




- రెండున్నర లక్షల మంది పేదలతో గృహ ప్రవేశం చేయించిన చంద్రబాబు
- పేదల ముఖాల్లో ఆనందం చూస్తుంటే నా జన్మ ధన్యమైందనిపిస్తోంది
- రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత భారీ స్థాయిలో గృహ ప్రవేశాలు
- పంపిణీ చేసిన ఇళ్లలో 1,00,875 టిడ్కో గృహాలు... 1,50,018 సాధారణ గృహాలు

2లో

## క్యూబాకు రష్యా చమురు నౌక...

# అనుమతిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన



2లో

- క్యూబాకు చమురు రవాణాపై కొంతకాలంగా అమెరికా ఆంక్షలు
- 7.3 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో రష్యా నౌక 'అనాటోలీ కొలోడ్కిన్' మార్చి 8న రష్యా పోర్ట్ నుంచి బయలుదేరింది




2లో

# ఎయిర్‌పోర్టుల్లో చౌక ధరలకే ఫుడ్..

- రూ.10కే టీ, రూ.20కే స్నాక్స్
- అందుబాటు ధరలు.. స్థానిక రుచులు
- విమానాశ్రయాల్లో అధిక ధరలకు చెక్
- ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అత్యంత చౌక ధరలకే అందించేందుకు ఏర్పాటు
- "ఉడాన్ యాత్రి కేఫ్"ల సేవలను మరింత విస్తరించింది
- కేఫ్‌లలో టీ, కాఫీ, సమోసా, వాటర్ బాటిల్ వంటివి కేవలం రూ.10 నుంచే లభించనున్నాయి

# ఇది మా మత్స్య సంపద...

## ఇతర రాష్ట్రాల జాలర్లు రావడం కరెక్ట్ కాదు

- స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుంది
- పొరుగు రాష్ట్రాల జాలర్ల చొరబాట్లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం
- అవసరమైతే మరో నాలుగు గస్తీ బోట్లను కూడా పంపించి తీర ప్రాంత నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తాం
- "మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మన మత్స్య సంపద మన మత్స్యకారులకే చెందాలి



అమరావతి: ఇతర రాష్ట్రాల జాలర్లు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగించడం ఏమాత్రం సరికాదని, ఇక్కడి మత్స్యకారుల జీవితాలను దెబ్బతీసే ఈ చర్యలను ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి మిగతా..2లో

## దక్షిణ సూడాన్‌లో నరమేధం... 70 మంది మృతి

మృతుల సంఖ్య 85 వరకు ఉండొచ్చు



2లో

- ప్రాథమిక నివేదికల ప్రకారం, బంగారు గని వద్ద తలెత్తిన ఒక వివాదమే ఈ దాడికి కారణమైంది
- సాయుధ దుండగులు ఒక్కసారిగా పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు

## జర్నలిస్ట్ కేపీ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డిల అరెస్టు..

### అసెంబ్లీ ముట్టడి కోసం షాద్ నగర్ పోలీసుల ముందస్తు చర్యలు..

### ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరేందుకు జైలుకెళ్ళడానికైనా సిద్ధమే..

### స్వరాష్టంలో అరెస్టులు సిగ్గు చేటు..



( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈనెల 30న అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పిలుపుకు ప్రభుత్వం స్పందించి ముందస్తు చర్యలను చేపట్టింది. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలంగాణ ఉద్యమకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి పి వెంకటరామ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా (కేపి)లను ముందస్తు అరెస్టులు చేశారు. వారి ఇళ్ల వద్ద నుండి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం స్థానిక పోలీసులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు పలువుని అరెస్టు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి, జర్నలిస్ట్ కేపీలు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ..



తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించింఛాయనీ, అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు, హెల్త్ కార్డులు, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామని, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు దక్కడానికి తాము జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారులకు భయపడి అరెస్టులకు పాల్పడడం హాస్యాస్పదమని అన్నారు. ఉద్యమకారులు పినపాక ప్రభాకర్, మన్నె నారాయణ, రాజ్యలక్ష్మి, సిరాజుద్దీన్ తదితరులను అదుపులోకి తీసుకోవడానికి పోలీసులు ప్రయత్నాలు మొదలుపెట్టారు..

## పాండ్రాల రాజుకు” తెలంగాణ సేవ రత్న జాతీయ పురస్కార అవార్డు ప్రధానం చేశారు.



కుత్బుల్లాపూర్ మార్చి 30 ( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ భాషా సాంస్కృతిక ప్రతిక శాఖ ఓ తెలంగాణసాహిత్య అకాడమీన సౌజన్యం తో గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం గట్టుదుద్దెనపల్లి



గ్రామానికి చెందిన “పాండ్రాల రాజు పామాజిక సేవ చేస్తూ పలువురి మన్ననలు అందుకుంటున్న వారికి” వైద్యుల గ్లోబల్ పౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో తెలంగాణ సేవా రత్న జాతీయ పురస్కారం”. హైదరాబాద్ రవీంద్రభారతీలో పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా. పాండ్రాల రాజు మాట్లాడుతూ స్థాయి గొప్పదే కావచ్చు నడిచిన దారిని, కన్న ఊరిని కన్నతల్లితో, సమానం అని.. ఉద్దేశంతో, ముందుకు అడిగేయాలని, అంతరంగ ధైర్యంతో, కులమత బేధం లేకుండా, తెలంగాణ రాష్ట్రంలో కానీ విని ఎరగని విధంగా ఎక్కడ లేని విధంగా మానవత్వ దృక్పథంతో, మన గట్టుదుద్దెనపల్లి లో భవిష్యత్ తరాలకుమంచివిజయమని.నిరాశనిశ్శబ్దంగాధైర్యాన్నిపెంచుతుందని. వారు తెలిపారుజాతీయ తెలంగాణ రత్న అవార్డు” ను అందుకోవటం చాలా సంతోషంగా ఉందని సంస్థ వారికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాండ్రాల రాజుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా జిల్లెల్లమూడి అమ్మ 103వ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి తుల్జా భవాని దేవాలయం ప్రాంగణంలో జిల్లెల్లమూడి అమ్మ 103వ జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ముఖ్య వక్తగా మధురభారతి ఆచార్య మల్లా ప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి విచ్చేసి అమ్మ మహిమను, ఆమె ప్రేమ తత్వాన్ని విశదీకరించారు. “ఎవరైనా ఆకలితో రావచ్చు, కానీ ఎవరూ ఆకలితో తిరిగి వెళ్లకూడదు” అనే జిల్లెల్లమూడి అమ్మ ఆలోచనలోని మానవతా సందేశాన్ని ఉపమానాలతో అందరికీ హృదయానికి హత్తుకునేలా వివరించారు. శ్రీరామనవమి ఉత్సవాలు ఎలా ప్రతి ఊరిలో జరుపుకుంటారో, అదే విధంగా జిల్లెల్లమూడి అమ్మ పేరుతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రతి ప్రాంతంలో నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణలో దాదాపు 1000 మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం చివరలో భక్తులు “ఓం శ్రీ మాతయే నమః” అంటూ అమ్మను స్మరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సియు ఆచార్యులు ఎస్.వివిఎస్ నాగేశ్వరరావు, ఆచార్య పమ్మి పవన్ కుమార్, పూర్వ విద్యార్థులు పార్థసారథి, విజయపాల్ రెడ్డి, ఎంశంకర్, సురేష్, యు హెచ్ క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపాల్ పీ.మురళి పి.శ్రీనివాసరావు, జీవన్ మంగేష్కర్, అశోక్, కృష్ణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేష్ చంద్ర-శ్రియ నిశ్చితార్థ వేడుకలు

### -బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఉంగరాల మార్పిడి

### -నూతన జంటకు శుభాకాంక్షలు వెలువ



షాద్‌నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): షాద్‌నగర్ సమీపంలోని పర్గి రోడ్‌లో ఉన్న అకుల మల్లేష్ ఫంక్షన్ హాల్‌లో నరేష్ చంద్ర--శ్రియల నిశ్చితార్థ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయం, సంస్కృతి, ఆనందోత్సాహాలు కలగలిపిన ఈ వేడుకలో ఇరువురు కుటుంబాల బంధుమిత్రులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత శోభాయమానం చేశారు. వరుడు--వధువు పరిచయంవరుడు నరేష్ చంద్ర, బృంగి కృష్ణ--లక్ష్మి దంపతుల కుమారుడు. వధువు శ్రియ, మనపాటి ప్రశాంత్ కుమార్-- గీత దంపతుల కుమార్తె. తాత విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు, నాని పర్యవేక్షణలో పెరిగిన శ్రియ మంచి కుటుంబ నేపథ్యం, సాంప్రదాయ విలువలతో పెరిగిన ఈ జంట వివాహ బంధానికి అడుగుపెడుతున్న సందర్భంగా ఇరు కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సాంప్రదాయ బద్ధంగా నిశ్చితార్థం, మంగళ వాయిద్యాల మధ్య, పండితుల మంత్రోచ్చారణల నడుమ నిశ్చితార్థ కార్యక్రమం ఘనంగా జరిగింది. వధూవరులు పరస్పరం ఉంగరాలు మార్చుకుని తమ కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో హాజరైన అతిథులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలియజేశారు. అందంగా అలంకరించిన వేదికవేడుక కోసం ఫంక్షన్ హాల్‌ను ప్రత్యేకంగా పుష్పాలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీపాల కాంతులతో వేదిక మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఫోటో సెషన్లు, కుటుంబ సభ్యులతో సందడి వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. “అతిథులకు ఆతిథ్యం” వేడుకకు విచ్చేసిన అతిథులకు రుచికరమైన విందు భోజనాలు ఏర్పాటు చేసి ఆతిథ్యాన్ని చాటారు. ప్రతి ఒక్కరూ ఈ వేడుకను ఆనందంగా ఆస్వాదించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, ఆతిథులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవిత ప్రయాణం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ నిశ్చితార్థ వేడుక కుటుంబాల కలయికకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల అభ్యున్నతికి సేవా భారతి కృషి..గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పేదప్రజలకు సేవలు అందించడంలో సేవా సంస్థలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని, ముఖ్యంగా సేవా భారతి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తోందని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో సేవా భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “సేవా భారతి డాక్టర్ హెడ్గేవార్ రక్త నిధి కేంద్రం”ను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవా భారతి సభ్యులు, వైద్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సేవా భారతి పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం సేవలు అందిస్తున్న ప్రముఖ సామాజిక సంస్థ అని గవర్నర్ ప్రశంసించారు. హైదరాబాద్ నగరంలో అత్యాధునిక సదుపాయాలు, సాంకేతిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఇలాంటి రక్త కేంద్రాన్ని తాను మొదటిసారి చూడటం ఆనందంగా ఉందన్నారు. కష్టాలలో ఉన్న నిరుపేదలకు ఈ రక్త కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు. జాతీయవాది కె.బి.హెడ్గేవార్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, దేశహితానికి జీవితాంతం అంకితమై సేవలు అందించిన మహానుభావుడని గవర్నర్ కొనియాడారు. ఆయన పేరుతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా ‘మానవ సేవే మాధవ సేవ’ అనే సూత్రంతో ప్రజాసేవలో ముందుండాలని ప్రజా ప్రతినిధులకు సూచిస్తున్నారని ఈ సందర్భంగా గవర్నర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సేవా భారతి తెలంగాణ అధ్యక్షులు డి.దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ, ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు సేవా చేయి

### -‘ఐడియల్ కిచెన్’ కార్యక్రమం విజయవంతం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాధాపూర్‌లోని కాకతీయ హిల్స్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవెల్ల కార్తికేయన్ ఆధ్వర్యంలో నిర్వహించిన “ఐడియల్ కిచెన్ -- అవుట్‌డోర్ డైనింగ్ ఇనిషియేటివ్” కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో సమయం గడిపారు. ఈ సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన, అనాథ చిన్నారులకు రుచికరమైన భోజనం అందించడంతో పాటు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాలలో మెరిసిన ఆనందం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ..చిన్నారుల ఆనందమే నిజమైన ఆనందం. వారికి ఆహారం మాత్రమే కాకుండా విద్యా అవకాశాలు కల్పించడం సమాజం మొత్తం బాధ్యత. వెనుకబడిన పిల్లలకు అండగా నిలిస్తేనే సమాజం ముందుకు సాగుతుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు భోజనం స్వీకరించి, అందించిన బహుమతులను సంతోషంగా తీసుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా సమాజంలో మానవత్వం, సేవా భావం ఎంత ముఖ్యమో నిర్వాహకులు చాటి చెప్పారు. మానవత్వం, సేవలోనే మహిమ ఉంది అని అన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా బీజేపీ శిక్షణా తరగతులు ప్రారంభం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో “పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ -2026” శిక్షణా తరగతులు మియాపూర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ ప్రాంగణంలో మార్చి 28 నుండి 29 వరకు నిర్వహించన్నాయి. ఈ శిక్షణా కార్యక్రమం తొలి రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు, బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల అంత్యోదయ సిద్ధాంతం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా ఉండాలని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ బలోపేతానికి ఇలాంటి శిక్షణా తరగతులు కీలకమని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను లోతుగా అర్థం చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సేవా భావంతో పని చేస్తూ సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేపీ ప్రబారి ఆలే భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, ములుగు జిల్లా బీజేపీ ఇంచార్జి డాక్టర్ నరేష్, సీనియర్ నాయకులు బాల్దా అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, బోల్గాం యశ్వాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా బీజేపీ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు, హాజరయ్యారు.

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో మాధవరం కృష్ణారావును ఎమ్మెల్యే కృష్ణారావును కలిసిన..మారబోయిన రవియాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సోమవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు రవి యాదవ్, విజయ్ రెడ్డి సోమవారం కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలు, రాబోయే కార్యక్రమాలపై చర్చించారు. నాయకులు తమ ప్రాంతాలలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రజలతో మరింత సన్నిహితంగా మమేకమై, ప్రభుత్వ పథకాల్ని ప్రతి ఇంటికీ చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులను అభినందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా బీఆర్ఎస్ పార్టీలో ఐక్యత, క్రమబద్ధమైన కార్యాచరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు స్పష్టమవుతోంది. స్థానిక నాయకత్వం చురుకుదనంతో ముందుకు రావడం వల్ల పార్టీ పట్టు మరింత బలపడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా రాబోయే రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, గ్రౌండ్ స్థాయిలో బలమైన నెట్‌వర్క్ నిర్మాణంపై పార్టీ దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది.

## హఫీజ్‌పేట్‌లో ఘనంగా పవర్ లిఫ్టింగ్ పోటీలు

### -యువతలో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకర జీవనశైలికి క్రీడలు కీలకం..సీఐ శివప్రసాద్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): డబ్ల్యూర్పీఎఫ్ (డబ్ల్యూ ఆర్ పిఎఫ్) సంస్థ ఆధ్వర్యంలో, హఫీజ్‌పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ సహకారంతో పవర్ లిఫ్టింగ్ క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మక పోటీలు హఫీజ్‌పేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో పవర్ లిఫ్టింగ్, డెడ్‌లిఫ్ట్, బెంచ్ ప్రెస్ వంటి విభాగాలలో మహిళలు, పురుషులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మియాపూర్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శివప్రసాద్ హాజరై విజేతలకు మెడల్స్, నగదు బహుమతు లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇలాంటి పోటీలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కృష్ణ గౌడ్, ఎర్ర మహేష్, హరి, అభిలాష్, ఇందు, తిరుపతి, మనోజ్ యాదవ్, అఖిల్ యాదవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువత హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతం చేశారు.

## తెలుగుదేశం పార్టీ 45వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా

### -శేరిలింగంపల్లిలో ఘనంగా జెండా ఆవిష్కరణ

### -టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్..కట్టా వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాలు పూర్తి చేసుకుని 45వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. 1982లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎదిగిందన్నారు. “కూడు, గూడు, నీడ” అనే మహత్తర సిద్ధాంతాలతో ఎన్టీఆర్ అనేక సంస్కరణలు అమలు చేసి, పటేల్-పట్వారి వ్యవస్థను నిర్మూలించి ప్రజలకు సేవలందించిన మహానేత అని స్మరించుకున్నారు. అలాగే, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఐటీ హబ్‌గా, సైబర్ సామ్రాజ్యంగా అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణలో సంపద సృష్టికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్, శ్రవణ్ కుమార్, నాని, రాజు, కిరణ్, మధు మోహన్, రాజేష్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకులాల అధికారులు పేద విద్యార్థినీల పక్షమా?

### అవినీతి అధికారుల పక్షమా?

### ఆర్ సి ఓ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలిలి.

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్



మిర్యాలగూడ మార్చి30 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో వున్న దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల ముందు ధర్నా చేయడం జరిగింది.అనంతరం ఎస్ ఎఫ్ ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్‌లి మాట్లాడుతూ దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల లో విద్యార్థినీలు అర్థాకలితో అలమటిస్తున్న గురుకులాల ఉన్నత స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదు.ప్రభుత్వం అందించే మెను అమలు చేయమని అడిగిన విద్యార్థిని లను ఇష్టానుసారంగా తిడుతూ ఇబ్బందులు పెట్టడం చాలా దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు.ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన విషయం దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు సరిపడా భోజనం పెట్టడం లేదు రెండోసారి అన్నానికి వెళ్ళీన అమ్మాయిల ను అడ్డగోలుగా తిడుతు మీరు ఎక్కువ అన్నం,ఎక్కువ కూరలు తింటున్నారు . ఇప్పటికే బడ్జెట్ చాలా లాస్ లో వుంది .గత 20రోజుల నుంచి ఎలాంటి గుడ్డు,పండు, స్నాక్స్, చికెన్,మటన్ పిల్లలు కు పెట్టలేదు. అందరు అన్నం తిన్న తరువాత మిగిలిన అన్నం తిన్న విద్యార్థుల ను 8వ ,తరగతి,9వ,తరగతి విద్యార్థులను రాత్రి 8గంటలకు మోకాళ్ళ పై నిలబెట్టిన డ్యూటీ టీచర్ ను , ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి డిమాండ్ చేస్తున్నాం.తక్షణమే మిర్యాలగూడ డివిజన్ సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్పందించాలని పేద, మధ్యతరగతి విద్యార్థులకు కడుపునిండా భోజనం అందించే విధంగా చూడాలని అన్నారు.దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల పై ఒక ప్రత్యేక విచారణ కమిటీ తో విచారణ జరిపించి ఇప్పటి వరకు పేద మధ్యతరగతి బిసి బాలికల విద్యార్థినీ ల రక్తాన్ని తాగిన ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి లేని పక్షంలో ఆందోళన లు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్,కుర్ర సైదా నాయక్,ప్రసన్న, సూర్య,బన్ని,సుబాని, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బిజెపి కొందుర్గు ఉమ్మడి మండల ప్రశిక్షణా శిబిరం

### కార్యకర్తలను ఉత్తేజపరిచిన వక్తల ప్రసంగాలు



లోకల్ గైడ్ కొందుర్గు న్యూస్ : జిల్లేడు చౌదరిగూడ మండలం కేంద్రంలోని ఆర్య సమాజ మందిరంలో ప్రారంభమైన బిజెపి ఉమ్మడి కొందుర్గు మండల ప్రశిక్షణా శిబిరం బిజెపి కొందుర్గు, చౌదరిగూడ మండలాల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, ఎదిర రాజు ఆధ్వర్యంలో ఈరోజు విజయవంతంగా ముగిసింది. పార్టీ బలోపేతంకై నాయకులు, కార్యకర్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వక్తలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి భూపాల చారి, కందూరి మనోహర్ రెడ్డి, మచ్చ సుధాకర్ రావు, బోయ శంకర్, మంగన్నగారి బల్వంత్ రెడ్డి, ఈసరి సత్యం, బోయ కురుమయ్య, కోనేరు శ్రీనివాస్, కొమరబండ శ్రీశైలం, పర్వతాపూర్ సర్పంచ్ అశోక్, నవీన్, నరసింహ, సుధాకర్, రాజు, చంద్రశేఖర్ చారి, గోపాల్, బూత్ కమిటీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో వీకెండ్ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..138 మందిపై కేసులు నమోదు

### -సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 138 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డీసీపీ-1 రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ఈ విస్తృత తనిఖీల్లో మొత్తం138 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 121 మంది ద్విచక్ర వాహనదారులు, 5 మంది ఆటో డ్రైవర్లు,11 మంది కార్ డ్రైవర్లు, 1 హెవీ వాహన డ్రైవర్ ఉన్నారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసీ) ఆధారంగా కేసులను పరిశీలిస్తే--116 మంది 36 మి.గ్రా/100 మి.లీ నుంచి 200 మి.గ్రా/100 మి.లీ మధ్య,15 మంది 201 మి.గ్రా/100 మి.లీ నుంచి 300 మి.గ్రా/100 మి.లీ మధ్య, 7 మంది 301 మి.గ్రా/100 మి.లీ నుంచి 550 మి.గ్రా/100 మి.లీ మధ్య మద్యం సేవించి పట్టుబడ్డారు. పట్టుబడిన వారందరినీ చట్టపరంగా కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత-2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంది. అదనంగా, గత వారం (2026 మార్చి 23 నుంచి 2026 మార్చి 28 వరకు) మొత్తం 403 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 403 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మార్చి 30. (లోకల్ గైడ్)కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశాలకు ఫిక్స్ డు వేతనం 18000 ఇవ్వాలని చలో అసెంబ్లీ వెళ్తున్న ఆశలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఆశాలంతా నల్లగొండ సుభాష్ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా ఫిక్స్ 18 వేల రూపాయల వేతనం ఇస్తామని ప్రకటించిందని గెలిచి రెండున్నర సంవత్సరాలు అవుతున్న హామీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా హామీ అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలను ముందు రోజు రాత్రి ఇండ్ల మీద పడి మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టులు చేశారని, కొంతమంది ఏదో విధంగా హైదరాబాదు వెళ్లిన తర్వాత ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ర్యాలీగా వెళుతున్న ఆశ కార్యకర్తలను, సిఐటియు నాయకులు నిర్బంధించి పోలీసులు సూదులతో గుచ్చడం, గిచ్చడం లాంటి దుర్మార్గర కరమైన విధానాలను అవలంబిస్తూ అక్రమంగా అరెస్టులు చేశారని ఆరోపించారు. ప్రజా పాలన అని చెబుతూ ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలాంటి నిర్బంధ చర్యలు మానుకోకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం , జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్ అనురాధ, ఆశా వర్కర్స్ యూనియన్ తిప్పర్తి, కనగల్లు, రాములబండ , నల్లగొండ అర్బన్ లైన్ వాడ, మాన్యంచెల్క, పానగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు పార్వతమ్మ ,కే స్వర్ణ, వజ్రమ్మ, వీరభద్రమ్మ, ప్రేమలత, అనురాధ, జీవనజ్యోతి, ప్రమీల, రాజేశ్వరి, హేమలత, మాధవి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -30:లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు



గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఢాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ఢాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి ప్రజావాణి కార్యక్రమం పై అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు

-ఇద్దరు అధికారులు గైర్ హాజరు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 30 : ప్రజల సమస్యలను ఒకే వేదికపై పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం సింగరేణి మండలంలో నిర్వీర్యం అవుతున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణి కార్యక్రమానికి హాజరవ్వాల్సిన అధికారులు ఆలస్యంగా రావడం, మరికొందరు పూర్తిగా గైర్హాజరు కావడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని భావిస్తారు.నిబంధనలకు తూట్లు.. కార్మికులకు భద్రత కరువు!అయితే తహసీల్దార్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశాలకు వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడం ప్రజలను తీవ్రంగా నిరాశపరుస్తుంది. ప్రత్యేకంగా హాస్టల్ వార్డెన్లు సమయపాలన పాటించడం లేదు. ఫారెస్ట్ శాఖ, వ్యవసాయ శాఖ హాజరు కావడం లేదు. అబ్కారీ శాఖ, విద్యాశాఖ అధికారులు మాత్రం తమ అసిస్టెంట్లను పంపించి చేతులెత్తేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారుల గైర్హాజరు ఎక్కువగా ఉంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజావాణి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తహసీల్దార్ కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -30:లోకల్ గైడ్ :పండుగ వాతావరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో



సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.మండల ప్రత్యేక అధికారులు కూడా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులందరు గ్రామ సభల్లో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత 2.5 సంవత్సరాల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు.అభయహస్తం గ్యారంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభలో ప్రజల ముందు వినిపించాలని అన్నారు. పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరగాలని, దానికి అనుగుణంగా ఎల్.ఈ.డి. స్క్రీన్, సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గీతంతో గ్రామ సభ ప్రారంభం అవుతుందని, అనంతరం సీఎం సందేశం, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలియజేయడం, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధుల సందేశంతో కార్యక్రమం ఉండాలని తెలిపారు.గ్రామ పంచాయతీ సభ నిర్వహణకు ప్రతి గ్రామానికి బడ్జెట్ వచ్చిందని, ఈ నిధులు వినియోగిస్తూ గ్రామసభ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ అధికారి ప్రత్యేకంగా గ్రామ సభల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు

# పెరక కులస్తుల లో నూతన ఉత్తేజాన్ని నింపిన దయానంద్

హాస్టల్ విద్యార్థులకు 50% రాయితీతో భోజనం



జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్):శ్రీరామ్ దయానంద మాజి అధ్యక్షులు రాష్ట్ర పెరిక కుల సంఘం, పెరిక విద్యార్థి వసతిగృహం అధ్యక్షులు ఖైరతాబాద్ శ్రీరామ్ దయానంద ది. 27 - 05 1949 లో జన్మించినారు. వీరి తల్లిదండ్రులు వెంకటస్వామి-శ్యామలమ్మ స్వగ్రామం లక్డారం పటాన్చెరువు మండలం సంగారెడ్డి జిల్లా రాజుపేట గ్రామండ మండలం నల్లగొండ జిల్లా వాస్తవ్యులు బెడద శంకరయ్య -భద్రమ్మ పుత్రిక రాజకుమారి తో ది 27- 05-1973 దయానంద వివాహం జరిగినది.శ్రీరామ్ దయానంద పెరిక జాతి అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్న విశిష్ట నాయకుడురాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడిగా 2009-2012 వరకు, పెరిక విద్యార్థి వసతిగృహం ఖైరతాబాద్ అధ్యక్షుడిగా 2019-2022 వరకు సేవలందించినారు. వారి హాయంలో హాస్టల్ విద్యార్థులకు 50% రాయితీతో భోజనం ఏర్పాటు చేయనైనది విద్యార్థులు పై చదువుల కోసం వారి భవిష్యత్తు కోసం కోచింగ్ సెంటర్ కు హాస్టల్ నిధులను తీర్మానం ప్రకారం ఖర్చు చేయనైనది (మహిళ) విద్యార్థిని ల కు హాస్టల్ వసతి కల్పించాలని ధర్మకర్త మండలి లొ తీర్మానం చేసినారు. హైదరాబాద్ నిజాం కాలేజీ గ్రౌండ్లో పెరిక గర్జన పేరుతో 08-04-2012 లో పెరిక మహాసభ నిర్వహించటం లక్ష మంది పైగా పెరిక కులస్తులు హాజరు కావడం రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. ఆయన నాయకత్వాన్ని సామర్థ్యాన్ని తెలుపుతుంది క్రమశిక్షణ, శాంతియుతంగా ఆ సభ విజయవంతమైంది,ఈ సభ పెరక కులస్తులలో నూతన ఉత్తేజాన్ని నింపింది, పెరిక జాతి ఉనికిని జాతి పరువు ప్రతిష్టలతో పెంపొందించింది, సంఘటిత శక్తిని దశ దిశల వ్యాపింపజేసింది పెరిక కుల చరిత్రలో ఇలాంటి సభ ఎప్పుడు జరగలేదు మహాసభను విజయవంతంగా నిర్వహించి చరిత్రను సృష్టించిన మహా నాయకుడు దయానంద్,ఈ మహా సభకు అప్పటి వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ మంత్రివర్యులు బసవరాజు సారయ్య, మన కుల రత్నాలు ఎమ్మెల్యే గంప గోవర్ధన్,ఎమ్మెల్సీ బోడ కుంటి వెంకటేశ్వర్లు,మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రయ్య, నమస్తే తెలంగాణ సంపాదకులు అల్లం నారాయణ, రాజ్యసభ సభ్యుడు టి దేవేందర్ గౌడ్, టిఆర్ఎస్ ప్రతిపక్ష నేత ఈటెల్ రాజేందర్ , బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య , ఎంపీలు పొన్నం ప్రభాకర్, అంజన్ కుమార్ ,బిజెపి నేత కే లక్ష్మణ్, బండారు దత్తాత్రేయ, బీసీ సంఘం నాయకులు మన కుల గౌరవ నాయకులు ప్రతి జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి అదిక సంఖ్యలో హాజరైనారు. శ్రీరామ్ దయానంద మంచి మనసున్న మహా మనిషి చేతనైనంతలో పదిమందికి సహాయం చేయాలని సేవాభావం గల వ్యక్తిత్వం అయినది సుమారు 77 సంవత్సరాల వయసులో కూడా పెరిక కుల సంఘం సమావేశాలకు హాజరవుతూ తన సహకారాన్ని అందించటం ఆయన సేవభావానికి నిదర్శనం.రాష్ట్ర సంఘ నాయకులు మద్దాలింగయ్య సూచన మేరకు పరస్పర సహకార పొదుపు సంఘం స్థాపించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ సభ్యులను చేర్పించటం ఆయన గొప్ప దూరదృష్టం సూచిస్తుంది పరపతి సంఘం లో ఇప్పటికీ 1343 మంది సభ్యులుగా చేర్పించి బ్యాంకు నిబంధనలతో నడిపిస్తున్నారు భవిష్యత్తులో పెరికకుల కోఆపరేటివ్ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.దయానంద్ సేవలు పెరిక జాతికి గర్వకారణం,సమాజ సేవకుడు దూరదృష్టి కలిగిన రాష్ట్ర నాయకుడు, ఆయన ప్రగతిశీలి, ప్రతిభాశాలి తెలంగాణ యాసలో సామాన్యుడి భాష లో తన మృదువైన మాటలతో అందరినీ ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం ఆయనది.మహిళ హాస్టల్ కు శంకుస్థాపన చేసి పనులు జరుగుతున్న విషయంలో నా కల సాకారం కాబోతుందని సంతోషం వ్యక్తం చేసినారు.వారికి ముగ్గురు కుమార్తెలు :1). మాధవి,రమేష్( ఖూబా) 2). ప్రశాంతి,దీపక్ (ఖూబా) 3). స్మిత, వీణ రేడియాలజీ, రఘురాం వీణగ్యాస్ట్రాలజీ హైదరాబాద్ శ్రీరామ్ దయానంద్ సెల్ నెం. 9849043854 గజ్జవెల్లి సత్యనారాయణ గ్రంథకర్త,పెరిక కుల సమగ్ర కుటుంబ సర్వే రాష్ట్ర కోఆర్డినేటర్ తెలియజేశారు. సెల్ నెం. 8374612237....

# కారేపల్లిలో నిరుయోగంగా మహిళ టీ క్యాంటిన్లు



ఖమ్మం జిల్లా,కారేపల్లి : లోకల్ గైడ్,మార్చి30 : తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాలను(ఎస్ ఎచ్ జీ )ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను(స్త్రీ టీ క్యాంటీన్లు) ఏర్పాటు చేసింది. అయితే అవి కొన్నిచోట్ల కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోతున్నాయి. క్షేత్రస్థాయిలో మహిళలకు నిజమైన ఉపాధిని కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించి ఈ క్యాంటీన్లను మహిళ స్వయం సహాయక సంఘాల(ఎస్ ఎచ్ జి )సభ్యులే నిర్వహించేలా ప్రభుత్వ కార్యాలయాలు, నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ల ద్వారా నిర్వాహక మహిళలకు స్వయం ఉపాధి లభించడమే కాక అదనపు ఆదాయం చేకూరుతుంది.కారేపల్లి మండలంలో రెండు చోట్ల స్త్రీ టీ క్యాంటీన్లను ఏర్పాటు చేయగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ మాత్రం ఎప్పుడూ మూతపడే ఉంటుంది.ఇతర చోట్ల మహిళలు ఈ క్యాంటీన్లను విజయవంతంగా నడుపుతూ ఇంటికి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటుండగా ఇక్కడి నిర్వాహకుల తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సింగరేణి ఐకెపి ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వరరావును నమస్తే తెలంగాణ వివరణ అడగగా.. 8 నెలల కిందట ప్రారంభించిన ఈ క్యాంటీన్‌ను సదరు స్వయం సహాయక సంఘం సభ్యురాలు సక్రమంగా నిర్వహించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు.కారేపల్లి లోని రెండు స్త్రీ టీ క్యాంటీన్లకు సామాజిక పెట్టుబడి నిధి(సీఐఎఫ్)నుండి బ్యాంకు ద్వారా ఒక్కొక్కరికి రూ.1,50,000లు రుణం(ఆర్థిక సహాయం)ఇచ్చి ఈ క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న క్యాంటీన్ సక్రమంగానే నడుస్తుందన్నారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న క్యాంటీన్‌ను వేరే స్వయం సహాయక సంఘం సభ్యురాలుకు అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశకార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ హీరాలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 30 : కారేపల్లి మండలం ఉమ్మడి భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ గాజుల తండా గ్రామం లో పఠాన్ సైదా బీ , ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని , సోమవారం నాడు గృహప్రవేశం చెయ్యడం జరిగింది. ఈ గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, వారు ఏర్పాటు చేసిన అతిధ్యాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హిరలాల్ మాట్లాడుతూ పేదవారి ఆత్మ గౌరవలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం లోని ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం పనిచేస్తూ , అన్ని వర్గాల కుటుంబలకు వారు కన్నా కళలకు సాధనకు కృషి చేస్తుందని , రానున్న రోజుల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ళు మరింత మంది లబ్దిదారులకు అందించే దానికోసం మన ప్రియతమా నాయకుడు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అసెంబ్లీ లో స్పీకర్ సాక్షిగా ప్రభుత్వం నకు విన్నవించారాని గ్రామ పంచాయతీ ప్రజలకు తెలిపారు . ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు గాంధీ , మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్ , గుట్టకింది గుంపు మాజీ ఉప సర్పంచ్ గౌస్ పాషా , షేక్ అలీ , డీలర్ దళ్ సింగ్ , రాంబాబు , పాషా , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల్లో బ్రాహ్మణులు మాత్రమే పూజలు చేయాలనే రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.




హైదరాబాద్ :లోకల్ గైడ్ :భక్తులు అన్ని వర్గాల వాళ్ళు ఉన్నప్పుడు, పూజారులు మాత్రం ఒకే వర్గం వాళ్ళు ఎలా ఉంటారు..?హిందూ దేవాలయాల్లో బ్రాహ్మణులు మాత్రమే పూజలు చేయాలని రాముడు చెప్పాడా..? కృష్ణుడు చెప్పాడా..? వెంకటేశ్వరుడు చెప్పాడా..?మా అన్న జాంబవంతుడు తన అక్కను శ్రీకృష్ణుడుకి ఇచ్చి పెళ్ళి చేశాడు.మా అక్కను పెళ్లి చేసుకున్న కృష్ణుడు మాకు బావ అయినప్పుడు మా బావ గుడిలో మేము పూజలు చేయకుండా మీరు ఎట్లా పూజలు చేస్తారు..?కృష్ణుడికి మీరు ఏం సహాయం చేసారో చెప్పండి.మేము సొంత అక్కనే ఇచ్చి పెళ్ళి చేసినం.- మందకృష్ణ మాదిగ సంచలన కామెంట్స్.

# గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

-రాష్ట్ర స్థాయి పోటీలకు 18 మంది క్రీడాకారులు ఎంపిక



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గోపినగర్ ప్రధాన కూడలిలో తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ విభాగంలో వివిధ బరువు విభాగాలలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయకిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి విజేతలుగా నిలిచారు. మహిళల విభాగంలో అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి ప్రతిభ కనబర్చారు. అలాగే రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డి మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మొత్తం 18 మంది క్రీడాకారులు ఏప్రిల్ 2న కామారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరైన పిసిసి ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకుడు రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కుస్తీ భారతదేశపు ప్రాచీన క్రీడ అని, ఒలింపిక్స్‌లో కూడా ప్రాధాన్యత కలిగి ఉందని పేర్కొన్నారు. యువత కుస్తీ వంటి క్రీడల వైపు ఆసక్తి చూపించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తుల్జాభవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చుమొళ్ల పాండు గౌడ్, అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్. పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్‌తో పాటు కుస్తీ ప్రముఖులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి

**జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి**

**లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



న్యూఢిల్లీ :లోకల్ గైడ్ :న్యూ ఢిల్లీ: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు.చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్తూపంనేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచింది. శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3-4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్-భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోంది.సదుపాయాల కల్పన అవసరంఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలిపురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఆశాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ కారేపల్లి లో రాస్తారోకో

-సీ ఐ టీ యు మండల కన్వీనర్ కే. నరేంద్ర







కారేపల్లి: 30-03-26:ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 30 : ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ సందర్భంగా అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి హైదరాబాదు ఏ ఒక్క ఆశ వర్కర్ వెళ్లకుండా గృహాలు పోలీస్ స్టేషన్ల వద్ద పోలీసులు నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చెప్పుకుంటున్నట్లు ప్రజాపాలన కిందకు రాదని ప్రజాస్వామికంగా వ్యవహరించడమే అవుతుందని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర విమర్శించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ అధ్యక్షతన జరిగిన రాస్తారోకోని ఉద్దేశించి నరేంద్ర మాట్లాడుతూ అందరికీ తనను కలిసేందుకు అనుమతి ఇస్తానని, సమస్యలు వింటానని, పరిష్కరిస్తానని ఎందుకంటే ఇది ప్రజల పాలన అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలు చర్చకు పెట్టాలని వివిధ రంగాల కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి ఎవరు హైదరాబాద్ రాకుండా పోలీసులను ఉపయోగించి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అనిత్యం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రజా ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న ఆశ వర్కర్స్ తమ సమస్యల పరిష్కరించాలని హైదరాబాద్ వెళితే సమస్యలు పరిష్కరించకపోగా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారని అయినా ఎక్కడ వెరవకుండా ఆశ వర్కర్స్ పోరాడారని వారు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కావని కనీసమైన హక్కులని 18 ఫిక్స్ వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గత సమ్మె కాలపు హామీలు నెరవేర్చడం, కార్మికులుగా గుర్తించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వంటి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ధర్నాకు చాలా రోజుల ముందుగానే ఇచ్చినప్పటికీ పీహెచ్సీ స్థాయి నుంచి దశల వారి ఆందోళన చేస్తూ తమ సమస్యలు విన్నవించుకుంటున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన ప్రభుత్వం కళ్ళు ఉన్న కబోదిలా నటిస్తూ చెవిటివాని ముందు శంఖం ఊదినట్టుగా వ్యవహరిస్తూ ఆశా లను మోసం చేస్తున్నదని సమస్యలు పరిష్కరించే ఉద్దేశం లేకనే మహిళలని చూడకుండా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సమ్మెలోకి వెళ్లే పరిశుద్ధాక తెచ్చుకోవటానికి నరేంద్ర హెచ్చరించారు . ఈ రాస్తారోకోలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల , ఉపాధ్యక్షురాలు జంగా కళ్యాణి , సరస్వతి , చంద్రమ్మ , దేవి , మేదరి కుమారి , పద్మ , భారతి , అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం ...టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తూ, ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడానికి శ్రద్ధ చూపిస్తున్నారని, ఉపాధ్యాయులకు అనేక సమస్యలు సృష్టిస్తున్నారని, సమస్యల వలన విద్యా బోధనపై ప్రభావం పడకుండా ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఉండి విద్యారంగాన్ని కాపాడుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి విమర్శించారు. సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం సున్నంబట్టిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యారంగాన్ని ప్రయోగశాలగా మార్చవద్దని హితవు పలికారు. గత ప్రభుత్వాలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల పేరుతో విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేశాయని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపించే ఆలోచన చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర విద్యా కమిషన్ 20 పాఠశాలలను కలిపి ఒకే విద్యా సంస్థగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ?బకాయి ఉన్న డీఏ లను వెంటనే మంజూరు చేయాలని, ?కొత్త పీఆర్సీ ని ప్రకటించి, తక్షణమే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ కె.మాధవరెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.ప్రేమ్ సింగ్, బి.రమేష్, జిల్లా కౌన్సిలర్ వి.శ్రీను, మరియు మండల కమిటీ సభ్యులు జి.రాజబాబు, బి.దేవేందర్, బి. హీరాలాల్, బి.కోటేశ్వరరావు, బి.శోభన్ బాబు, బి.వెంకన్న, హెచ్. భాస్కర్ నాయక్, డి.సురేష్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# 'అమ్మకు అక్షరమాల' తో మహిళా సాధికారత

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అశ్వారావుపేట ఏపిఎం దేవామణి**





అశ్వారావుపేట, లోకల్ గైడ్ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మండలం కొత్త మామిళ్లవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కేంద్రాల్లో ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. పాత మామిళ్లవారిగూడెం, కోర్సగూడెం, ఉసిర్లగూడెం, మరియు బోరేలగుట్ట కేంద్రాల్లో జరుగుతున్న ఈ పరీక్షలను అశ్వారావుపేట ఏపిఎం దేవామణి క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ?ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును, అభ్యాసకుల పురోగతిని అక్కడి గ్రామ దీపిక పెదపూడి బుజ్జి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్ష రాస్తున్న తల్లులను, వయోజనులను ఉద్దేశించి ఏపిఎం మాట్లాడారు. అక్షరం అనేది ఒక ఆయుధం. చదువుకోవడానికి వయసుతో సంబంధం లేదని ఏపిఎం పేర్కొన్నారు. 15 ఏళ్లు పైబడి చదువుకు దూరమైన వారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు స్వయం సమర్థులుగా ఎదగడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సంతకం చేయడం, పుస్తకాలు చదవడం మరియు రోజువారీ లెక్కలు నేర్చుకోవడం ద్వారా ఇతరుల చేతిలో మోసపోకుండా ఉండవచ్చని ఆమె సూచించారు. ప్రతి ఇంట్లో ఒక చదువుకున్న తల్లి ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆమె కొనియాడారు. తల్లిదండ్రులు అక్షరాస్యులైతే ఆ కుటుంబమే కాకుండా గ్రామం కూడా బాగుపడుతుందని, తద్వారా పిల్లల భవిష్యత్తు మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్షరాస్యత సాధించడం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పరీక్ష రాస్తున్న తల్లులను ఆమె అభినందించారు.?ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్ సత్యనారాయణ, గ్రామ దీపిక పెదపూడి బుజ్జి, వయోజన విద్యార్థులు, వృద్ధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మొబైల్ యాప్... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, మార్చి -30:లోకల్ గైడ్ :పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనం మొబైల్ యాప్ అమలులోకి వస్తుందని అన్నారు. గతంలో ఫిజికల్ కూపన్ ద్వారా ఇసుక తరలింపు జరిగేదని, దీనివల్ల కొన్ని అవకతవకలు జరిగే ఆస్కారం ఉండేదని, అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా ప్రతి అంశం ఆన్ లైన్ ద్వారానే ఉంటుందని అన్నారు. ఇసుక ఎవరికి అవసరం ఉన్న యాప్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని, సమర్పించిన దరఖాస్తు మేరకు ప్రత్యేకమైన క్యూ ఆర్ కోడ్ వస్తుందని, దాని ప్రకారం సంబంధిత లబ్ధిదారులకు డెలివరీ చేసే విధంగా యాప్ తయారు చేశామని అన్నారు జిల్లాలో ఇక నుంచి ఇసుక సరఫరా ఫిజికల్ కూపన్లు జారీ చేయడానికి వీలు లేదని, దీనిపై తహసిల్దార్లకు ప్రత్యేకమైన సర్క్యులర్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సామాన్యులు కూడా వినియోగించే విధంగా మన ఇసుక వాహనం మొబైల్ యాప్ తయారు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేయాలి**

**ఎండల నేపథ్యంలో ప్రతి శాఖ తమ పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, మార్చి -30:లోకల్ గైడ్ :జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు ముందస్తు జాగ్రత్త చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వడగాల్పుల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు (హీ ,,వేవ్ ప్రెపరెడ్నెస్ ), వివిధ శాఖల బాధ్యతలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజారోగ్యాన్ని కాపాడడమే ప్రథమ కర్తవ్యమని, వైద్య ఆరోగ్య



శాఖ అన్ని ఆసుపత్రులలో హీట్ స్ట్రోక్ చికిత్స ప్రోటోకాల్స్ పాటించాలని, ఓఆర్ఎస్, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శాఖలో నిర్వహించే కార్యక్రమాల్లో వడ గాల్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖలు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనుల సమయాన్ని సవరించాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు పాఠశాల సమయంలో మార్పులు చేసేలా చూడాలని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికులకు మధ్యాహ్న సమయంలో విరామం, నీడ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, బయట పనిచేసే వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి -గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండాలంటే అవగాహనతో పాటు సరైన జ్ఞానం అవసరమని సైబర్ నిపుణులు తెలిపారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కోసం నిర్వహించిన 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సులో వారు పాల్గొని కీలక సూచనలు చేశారు. గీతం స్పార్క్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాద్‌కు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారం అందించాయి. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి. హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఐఎఫ్ఎఫ్‌కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. డిజిటల్ మోసాల నుంచి రక్షణకు అవసరమైన ఆచరణాత్మక మార్గదర్శకాలను వివరించారు. బాధ్యతా యుతమైన ఆన్‌లైన్ ప్రవర్తనకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అనైతిక లేదా హానికర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్‌లైన్ 1930 లేదా ఞఎవతీఞతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సైబర్ హైజీన్, పాస్‌వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ విధానాలు, ఈమెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా సురక్షిత వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 'సైబర్ హైజీన్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్' ద్వారా విద్యార్థులను సమాజంలో సైబర్ అవగాహన విస్తరింపజేయాలని ప్రోత్సహించారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించగా, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా నిపుణులను గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌లను సందర్శించాలని ఆహ్వానించారు. ఈ కార్యశాలను ఏఐ, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.

# ఏప్రిల్ 6లోపు జర్నలిస్టుల అక్రెడిటేషన్ దరఖాస్తులు

-స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచన

-అర్హులకే కార్డులు..తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ విభాగం స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు ముఖ్యమైన మార్గదర్శకాలను వెల్లడించారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగ్స్, విద్యార్హతల సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తలు ప్రచురించినట్లు సంబంధిత ఎడిటర్ నుంచి ధృవీకరణ లేఖను కూడా జత చేయాలని సూచించారు. అదనంగా, దరఖాస్తుదారులు తాము ఇతర వృత్తులు లేదా పదవులలో (సొసైటీ ఛైర్మన్, డైరెక్టర్, ప్రభుత్వ ఉద్యోగి, న్యాయవాది, సర్పంచ్ తదితర) కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ సమర్పించాలి. పూర్తి చేసిన దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడంతో పాటు హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాలకు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపై చర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అందిన దరఖాస్తులను పరిశీలిస్తూ అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన జర్నలిస్టులకు దశలవారీగా కార్డులు జారీ చేసే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# బీసీలకు న్యాయం చేయకపోతే ఆందోళనకు సిద్ధమని హెచ్చరిక

బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు




చర్ల : లోకల్ గైడ్ :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, నాయీబ్రాహ్మణ నాయకుడు గోరింట్ల వెంకటేశ్వరావు, మైనార్టీ నాయకులు ఎస్ డీ అజీజ్, ఎస్కే సాదిక్, రజక సంఘం నాయకుడు సంతపూరి సతీష్, యాదవ సంఘం నాయకుడు గొలుసుల నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో బీసీలకు బడ్జెట్లో రూ.21,600 కోట్లు కేటాయించినప్పటికీ, కేవలం రూ.5,000 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని వారు ఆరోపించారు. కేటాయించిన నిధులను 100 శాతం వినియోగించడం లేదని, మిగిలిన నిధులు ఎటు వెళ్తున్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ అనేది అంకెల గారడీ కాదని, ప్రజల ఆశయాలకు అద్దం పట్టే రాజకీయ పత్రం కావాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. 52 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, అమలు సాధ్యం కాకపోయినా జీవో తీసుకువచ్చి ఇప్పుడు కోర్టు తీర్పు కారణంగా అమలు కుదరదని చెప్పడం బీసీలతో ఆటలాడటమేనని అన్నారు. రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది బీసీలకు భూములు లేవని, వారికి రైతుబంధు వంటి పథకాలు అందడం లేదని పేర్కొన్నారు. బీసీ స్వయం ఉపాధి కోసం నిధులు విడుదల చేయాలని, కార్పొరేషన్లకు తగినంత నిధులు కేటాయించాలని, బీసీ సబ్ ప్లాన్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో బీసీలకు 'బీసీ బంధు' కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, యాదవులకు గొర్రెల పంపిణీ, రజకులు, జాలర్లు, నాయీబ్రాహ్మణులకు పలు పథకాలు అమలు చేసి ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో కూడా బీసీలకు నష్టం జరుగుతోందని, వేల కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు చేసే ఆలోచనలు ఉన్నాయన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని, అది జరిగితే పేద బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్, వైద్య విద్యలను అభ్యసించే అవకాశం కోల్పోతారని పేర్కొన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని, బీదల ఇళ్లు కూల్చడం, హామీలు అమలు చేయకపోవడం, ప్రశ్నించే వారిని అణగదొక్కడం జరుగుతోందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీసీల శక్తిని చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

-అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

-డైరెక్టర్ వాణి త్రిమూర్తులు పొన్నాడ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం తమ బాధ్యత అని విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ వాణి త్రిమూర్తులు పొన్నాడ అన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ప్రాముఖ్యమైందని, వారు ఇలాగే సహకరిస్తే విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించగలమన్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని అంజయ్య నగర్‌లో ఉన్న విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ డెర్మటాలజిస్ట్ డాక్టర్ గోదావరి గైక్వాడ్, ఎస్ఐ చైతన్య రెడ్డి హాజరై విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంచి పాఠశాలను ఎంపిక చేస్తారని, అలాంటి నాణ్యమైన విద్య అందించే పాఠశాలల్లో విద్యా స్కూల్ ఒకటిగా నిలుస్తోందన్నారు. పిల్లలను శిక్షించకుండా సానుకూల దృక్పథంతో మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభలోని ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, సక్కుబాయి, మధుస్మిత, సుబ్బారావు, కొండల్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన 7 ధాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి



( లోకల్ గైడ్ ) ఖమ్మం జిల్లా ఎదులాపురం : ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు కొప్పుల భద్రయ్య నగర్ నందు షేక్ జహీద్‌లి నూతనంగా స్థాపించిన 7 దాబా ꠸ ఫ్యామిలీ రెస్టారెంట్‌లి ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి గారు ముఖ్య అతిధి గా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు గౌరవ అతిధిగ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనితలి గారు, విశిష్ట అతిధి గ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ లిశ్రీ తమ్మినేని నవగారు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నగర పారిశుద్ధ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఖమ్మం కార్పొరేషన్ కీలక అడుగు వేసింది.

సుమారు 60 లక్షల వ్యయంతో మూడు ఆధునిక స్వీపింగ్ మిషన్లను కొనుగోలు చేసి నగరంలోని మూడు ప్రాంతాలకు వాటిని కేటాయించారు.



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగర్ లో వివిధ పరికరాలను , మిషన్లను నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నగరంలో శుభ్రతను మరింత మెరుగుపరచడానికి ఆధునిక యంత్రాల వినియోగం అవసరమని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.రోడ్ల శుభ్రతను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్వీపింగ్ మిషన్లు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ కృష్ణాలల్, డి ఇ ధరణి కుమార్ ఏ ఇ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొలను మధుసూదన్ రెడ్డి మృతి బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి సంతాపం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పితృవియోగం పట్ల బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు.?సంతోష్ రెడ్డి తండ్రి కొలను మధుసూదన్ రెడ్డి సోమవారం రోజు తెల్లవారుజామున 03:30 గంటలకు పరమపదించడం పట్ల ఆమె సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోవడం సంతోష్ రెడ్డి కుటుంబానికి తీరని లోటు అన్నారు. మధుసూదన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానుఅని పేర్కొన్నారు.?వారి కుటుంబ సభ్యులకు రావు పద్మ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం...






ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్):ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా స్వర్గీయ ఎన్టీఆర్ కి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరంగా ముఖ్యంగా కాజీపేటలో ఉన్న పార్లమెంట్ కార్యాలయంలో పోలీస్ హెడ్ క్వార్టర్ ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద, పలు డివిజన్లలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి అన్నారు.తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా స్వర్గీయ ఎన్టీఆర్ కి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరంగా ముఖ్యంగా కాజీపేటలో ఉన్న పార్లమెంట్ కార్యాలయంలో పోలీస్ హెడ్ క్వార్టర్ ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద,పలు డివిజన్లలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు.

## వేసవికాలం దృష్ట్యా బ్లడ్ సెంటర్లలో రక్తం కొరత లేకుండా చూడాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్లా ని సోమవారం లోక్‌భవన్ లో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు, హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, డాక్టర్ పి .విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి రెడ్ క్రాస్ సొసైటీ సెవెన్ ప్రిన్సిపుల్స్ షీల్డ్, భద్రకాళి శాలువా, ప్రసాదం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసి హనుమకొండ రెడ్ క్రాస్ ఏజీఎం పుస్తకం ఇచ్చి రాష్ట్ర రెడ్ క్రాస్ జిల్లాల సేవాకార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు: శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ ఇప్పటి వరకు బ్రహ్మాండంగా సేవలు అందచేసినారు. ఇక ముందు కూడా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సంపాదించాలని తెలిపారు. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ బలోపేతం బ్లడ్ సెంటర్ల కార్యక్రమాల గురించి చర్చించి వేసవికాలం దృష్ట్యా బ్లడ్ సెంటర్లలో రక్తం కొరత లేకుండా చూడాలి, అదేవిదంగా ప్రకృతి వైపరీత్యాల పై అలెర్ట్ గా ఉండాలని సూచించారు. తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలో మొదటి స్థానంలో ఉండే విదంగా తన వంతుగా సహాయ సహకారాలు అందచేస్తాని తెలిపారు.గవర్నర్ కలిసిన వారిలో హనుమకొండ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కె. ప్రసాద్ రావు, మహేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి , రమేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నటరాజ్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి -30:లోకల్ గైడ్ :యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన యాసంగి (రబీ) 2025-26 సీజన్ ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు వివరాలతో పాటు రైతులకు జరిగే చెల్లింపులను కూడా రెగ్యులర్ గా మానిటర్ చేయడం జరుగుతుందని, రైతులకు చెల్లింపు జరిగినప్పుడే మన బాధ్యత పూర్తవుతుందని అన్నారు. ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన



కొనుగోలు కేంద్రాలలో రైతులకు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని, దీనిని ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు వెంటనే తరలించి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఐకెపి నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రత్యేకంగా రివ్యూ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గన్ని బ్యాగులు మిల్లర్ల నుంచి పూర్తి స్థాయిలో సేకరించాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం రవాణా వాహనాలు సరిగ్గా ఉండేలా చూడాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం కాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన తేమ యంత్రాలు, ఇతర ఇన్‌ఫ్రా అందుబాటులో ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేరా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఇబ్బందికరమైన కేంద్రాలలో ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వారం రోజులలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన టార్పాలిన్ ఎత్తు ప్రాంతంలో పెట్టాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ ఉండే విధంగా టెంట్ ఏర్పాటు చేయాలని, రైతులు ఎవరికీ వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్ జారీ చేయాలని, గన్ని బ్యాగుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మండల ప్రత్యేక అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -30:లోకల్ గైడ్ :ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి.,



ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 1594 మంది అభ్యర్థులకు ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, 1755 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అనువుగా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, టాస్ జిల్లా కో ఆర్డినేటర్ కే మంగపతి రావు, సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, పోలీస్, ఎన్పిడిసిఎల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్- ఎం ఈ ఎస్ ఏ-2026 క్యాలెండర్ ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 30. ( లోకల్ గైడ్) జిల్లా కలెక్టర్ కార్యాలయం, నల్లగొండలో టి ఎస్‌బి ఎం ఈ ఎస్ ఏ-2026 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు పూ.అ.భా.) వై అశోక్ రెడ్డి, చండూర్ రాజస్వ మండలాధికారి శ్రీదేవి, డి ఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో టీఎస్- ఎం ఈ ఎస్ ఏ జిల్లా గౌరవ అధ్యక్షులు డా. ఏ. ఏ. ఖాన్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ మోయిజ్, ప్రొఫెసర్ సయ్యద్ అలీ, జనరల్ సెక్రటరీ మహ్మద్ మహమూద్, అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వరుద్దీన్, యం. డి. అతీక్ అహ్మద్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. అఫ్జల్ బాబా, అబ్దుల్ హఫీజ్, ఎం.ఏ. గఫార్, ఎం.డి. నజీర్ అలీ, శ్రీ ఎం.డి. అన్వర్ పాషా, యం.డి. ఖాసీం , యండి . బషీర్, యస్.కె. హనీఫ్, యం.డి. శాకీర్ అలీ, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిత్య స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు



కుత్బుల్లాపూర్ మార్చి 30 (లోకల్ గైడ్ ప్రతినిధి)అంబర్పేట్ వైభవ్ నగర్ కాలనీ లోని నిత్య స్కూల్ వార్షికోత్సవ వేడుకలు భాగ్ లింగం పల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ అండ్ టూరిజం, కల్చర్ మినిస్టర్ జూపల్లి కృష్ణా రావు, అంబర్పేట్ ఎం.ఎల్.ఏ కాలేరు వెంకటేష్, ఇన్స్టిట్యూషన్ అఫ్ లోకాయుక్త రిజిస్టరర్ రఘు నాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అఫ్ ఎస్.బి మల్కాజ్గిరి గోవింద్ నరసింహ రెడ్డి, సీజన్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ హరిబాబు, నవ్య గ్రూప్ అఫ్ స్కూల్స్ డైరెక్టర్ జి. రమాదేవి, నవ్య గ్రూప్ అఫ్ స్కూల్స్ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ గోవింద్ భాస్కర్ రెడ్డి విచ్చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఇందులో భాగంగా విద్యార్థి విద్యార్థినులు వివిధ వేషాధారణలతో ఆట పాటల తో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుమాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుకలో తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహద పడుతాయని అన్నారు. విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్కూల్ నిర్వాహికులు మాట్లాడుతూ స్కూల్ స్థాపించినప్పటి నుండి అన్యూవల్ డే వేడుకలు జరుపు తున్నామని అన్నారు.. మేము చదువుతో పాటు విద్యార్థు లకు సాంస్కృతిక కార్యక్రమాలు, స్పోర్ట్స్ పట్ల ప్రోత్సహి స్తామని పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు అన్ని విధాలుగా సహకరిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులకు ధన్యవా దములు తెలిపారు. తమ ఆహ్వానన్ని మన్నించి విచ్చేసిన ముఖ్య అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం, టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, ఇతరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ సంస్కృతి కార్యక్రమాల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం పిల్లల్లో నూతన ఉత్తేజం వస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు

## అసంపూర్తిగా ఆగిపోయిన పానగల్ రోడ్డు విస్తరణ పానగల్ రోడ్డు అసంపూర్తిగా వదిలేసిన మున్సిపల్ అధికారులు

పానగల్ రోడ్డు టర్నింగ్ లో రోడ్డు ప్రమాదాలు

పానగల్ రోడ్డు విస్తరణ కటింగ్ బాధితులు కు ఉపాధి కల్పించాలి



వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) మార్చ్ 30.....వనపర్తి పట్టణ కేంద్రంలోనిఇటీవల కాలంలో వనపర్తి జిల్లా పానగల్ రోడ్డు విస్తరణ బాధ్యతలు ఇబ్బందులు పడుతున్నారు. రోజువారు చేసే కూలిపని చేసుకొని కుటుంబాన్ని గడుపుతున్నారని వాళ్లు చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు వారి యొక్క విలువైన ఆస్తిని వనపర్తి అభివృద్ధికి సహకరించారు . పానగల్ రోడ్డు టర్నింగ్ దగ్గర ఇబ్బందులు పడతాన్నారు అటు వాహనదారులు మధ్య రాత్రి వేళల్లో పవర్ ఆఫ్ అయితే మున్సిపాలిటీ టర్నింగ్ లో యాక్సిడెంట్ అయ్యే అవకాశం ఉంది. పాన్గల్ రోడ్డు బాధితులు చెబుతున్నారు అలాగే ఇల్లు డిమాలిష్ అయిన దగ్గర ఇంట్లోకి పాములు , జెర్రీలు, కప్పలు, తేలు, వస్తావున్నవి అని పానగల్ రోడ్డు బాధితులు భయభ్రాంతులతో ఉన్నారు కాబట్టి వెంటనే రోడ్డు వైన్డింగ్ పనులను పునః ప్రారంభం చేయండి అని వారన్నారు అదేవిధంగా ఇటీవల కాలంలో వనపర్తి జిల్లా పానగల్ రోడ్డు విస్తరణ బాధ్యతలు వనపర్తి అభివృద్ధికి సహకరించారు కానీ ఇంత వరకు పూనా ప్రారంభం కాలేదు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మార్నింగ్ వాక్ వచ్చారు జూన్ నెలలో వనపర్తి పానగల్ రోడ్డు విస్తరణ బాధితులకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాము మా యొక్క విలువైన ఆస్తిని మేము వనపర్తి అభివృద్ధికి సహకరించాము బాధ్యతలకు కోర్టు ఆర్డర్ ఉన్న కానీ సహకరించారు వనపర్తి అభివృద్ధికి. మున్సిపాలిటీ అధికారులు కూడా వచ్చారు ఎవరెవరికి అయితే ఇంకా రాలేదో బాధ్యతలని అడిగి తెలుసుకున్నాడు కానీ ఇంత వరకు పానగల్ రోడ్డు విస్తరణ పనులు మాత్రం జరగడం లేదు ఈ యొక్క విస్తరణకు ప్రపోజల్స్ కూడా ఉన్నాయి అటువైపు పెబ్బేర్ రోడ్డు విస్తీర్ణ పనులు అవుతున్నావి. వనపర్తి అభివృద్ధికి సహకరించిన పానగల్ రోడ్డు బాధితులకు సమాధానం చెప్పగలరు మున్సిపల్ ఎన్నికలు మూడు నెలలు కావస్తున్న కూడా ఇంతవరకు పనులు కూడా ప్రారంభం కాలేదు అని ప్రజలు పానగల్ రోడ్డు విస్తరణలో ఎన్నోసార్లు మున్సిపాలిటీ కమిషనర్ కలెక్టర్కు వినతిపత్రాలు ఇచ్చిన రేపు మా పో అని అధికారులు గడుపుతున్నార అని వారన్నారు పానగల్ రోడ్డు విస్తరణ బాధితులు వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని వారు అన్నారు



# నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి



ఖమ్మం : లోకల్ గైడ్: జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి న్యూ ఢిల్లీ: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు.చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్తూపం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచింది. శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3-4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్-భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోంది.సదుపాయాల కల్పన అవసరం ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలిపురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

# సి.ఎం.ఎలో మెరిసిన అఖిల నాగ రమ్య

- బెంగళూరు వేదికపై సత్తా చాటిన ఖమ్మం అమ్మాయి

- తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం



ఖమ్మం, మార్చి 30:లోకల్ గైడ్ :ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని అర్వపల్లి అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, బెంగళూరు వేదికపై ప్రశంసలు అందుకుని జిల్లా ఖ్యాతిని చాటింది. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె ఈ విజయంతో తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించడమే కాకుండా, అనేక మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది.ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన అర్వపల్లి నగేష్ -- శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె అయిన అఖిల నాగ రమ్య చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచింది. మౌంట్ ఫోర్ట్ స్కూల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి, పదో తరగతిలో 9.5 జీపీఏతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లోనూ అగ్రశ్రేణి ఫలితాలు సాధించింది.ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా గుంటూరులోని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగళూరులో జరిగిన గౌరవ కార్యక్రమంలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ, 'నా విజయానికి ప్రధాన కారణం నా తల్లిదండ్రులే. వారి కష్టం, ప్రోత్సాహమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి. నా విజయం వారికే అంకితం' అని తెలిపింది.అఖిల నాగ రమ్య విజయం పట్ల స్థానికులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె చెల్లెలు యువ నాగశ్రీ ప్రస్తుతం గుంటూరులో చార్టెడ్ అకౌంటెన్సీ (సి.ఏ) కోర్సు అభ్యసిస్తుండటం కుటుంబంలో విద్యాపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. సంకల్పం, కృషి, కుటుంబ సహకారం ఉంటే ఎంతటి ఉన్నత స్థాయికైనా చేరుకోవచ్చని అఖిల విజయం మరోసారి నిరూపించింది.

# అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవం



జిల్లా ప్రతినిధి మార్చి30 (లోకల్ గైడ్ న్యూస్):అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవం సందర్భంగా వరంగల్ లోని డాక్టర్.ఏ . రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవం పురస్కరించుకొని రామన్నపేటలో గల గాంధీ హోటల్ పేరుతో నిర్వహిస్తు గత 50 సంవత్సరాల నుండి ఇడ్లీ కొట్టు పెట్టి 8మందికి జీవన ఉపాధికల్పిస్తూన్నటువంటి ప్రసిద్ధి గాంచిన గాంధీ హోటల్ నిర్వాహకులైన గాంధీని, సహాయకుడు సతీష్ ను ఘనంగా శాలువ తో, బొకేలతో సన్మానించడం జరిగిందని తెలిపారు. మనం టిఫిన్ చేయడానికి తినే ఇడ్లీ వెనుక కథ సారాంశం చాలా ఉంది. అసలు దీని పుట్టుక వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. కోయంబత్తూరు కు చెందిన ఇనియాన్ అనే ఒక వ్యక్తి 1,328 రకాల ఇడ్లీలను తయారు చేసి ఒక 44 కిలోల పెద్ద ఇడ్లీ ని తయారుచేసి ఇడ్లీ పై తనకున్న ఇష్టాన్ని, మక్కువనుచాటి చెప్పాడు. ఈ సందర్భంగానే ప్రపంచం మొత్తం యావత్తు ఇడ్లీ దినోత్సవం జరుపుకుంటుంది. ముఖ్యంగా చెప్పాలంటే ఇది ఫైబర్ ఆహారంగా భావించవచ్చు. తేలికగా జీర్ణమైన ఆహారము అలాగే ఏ విధమైన జబ్బులు నైనా ఈ ఆహారం మనం తీసుకోవడానికి ఏ విధమైన ఇబ్బంది ఉండదు. జీరో కొలెస్ట్రాల్ తో, ఆవిరితో తయారు చేసే అల్పాహారం కేవలం ఇడ్లీ అని చెప్పవచ్చు అన్నారు. ఇది తయారు చేసే వెనుక ఎంతో కష్టంతో కూడుకున్న పని ఉంటుంది. ఇడ్లీ చేసే ముందు రోజు రవ్వ మరియు మినప్పప్పు ఇవన్నీ నానబెట్టి మరుసటి రోజు వాటిని రుబ్బి కేవలం ఆవిరితో తయారు చేసే ఆహారం. ఇది సురక్షితం తేలికైన ఆహారం. అలాగే దానితోపాటు చట్నీలు మరియు సాంబారు తయారుచేసి ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడైన గాంధీ మాట్లాడుతూ ఆ రోజుల్లో ప్లేట్ ధర 50 సంవత్సరాల క్రితం 10 పైసలతో మొదలుపెట్టి ఈరోజు నాతో పాటు 8 మందికి జీవ నోపాది కల్పిస్తూనాన్ అన్నారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకొని జీవనం సాగిస్తూ కొంతమంది కి ఉపాధి కల్పిస్తున్నాను అన్నారు. ఇది నా కు సంతృప్తిని ఇస్తుందనీ తెలిపారు. ఈ సందర్భంగా నన్ను సన్మానించడం గుర్తించడం అనేది చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అలాగే హోటల్ లో పనిచేసే వర్కర్లు కూడా చాలా సంతోషం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, మెంబర్స్ నల్ల సత్యనారాయణ, రామ శ్రీనివాస్, పడిశాల రాజు పని చేసేవారు సంధ్య,శాంతి, యశోద ,లావణ్య ,మాధవి, సుగుణ ,పద్మ ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# 4సంవత్సరాల క్రితం హత్య కేసు చేదించిన ఎస్పి..... సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల అరెస్టు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 4సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న హత్య కేసును కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి నితికా పంత్ ప్రత్యేక చొరవతో చేధించారు.ఎస్పిప్రత్యేక పోలీస్ టీమ్ ను ఏర్పాటు చేసి,కేసు పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు నిందితులను అరెస్టు చేయడంలో ఆమే సఫలీకృతులయ్యారు.వివరాల్లోకి వెలితే 2022 సంవత్సరంలో పెంచికల్ పేట్ మండలానికి చెందిన సాగర్ అనే వ్యక్తి ఆసిఫాబాద్ నుండి గుండి గ్రామానికి వెళ్లే దారిలో శవమై కనిపించగా,అనుమానస్పద మరణంగా పోలీసులు కేసు నమోదు చేసి,పూర్తి విచారణ అనంతరం హత్యగా నిర్ధారించారు.కాగా హత్య కేసు 4సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉండగా,ఆ కేసును జిల్లా ఎస్పి నేతృత్వంలో ఆసిఫాబాద్ టౌన్ సిఐ బాలాజీ వరప్రసాద్,డిసిఆర్బి సిఐ శ్రీధర్,ఐటి కోర్ సిఐ రవీందర్,కౌటాల సిఐ సంతోష్ కుమార్,ఐటి కోర్ కానిస్టేబుల్ మహేష్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి,వారికి తగిన సూచనలు ఇస్తు దర్యాప్తు కొనసాగించారు.సాంకేతిక మాధ్యమాల ద్వారా ఆధారాలు సేకరించి నిందితులను గుర్తించి విచారణ చేపట్టారు.కౌటాల బిసి బాయ్స్ హాస్టల్ కుక్,మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన కొండూరి మల్లేశ్వరి,పెంచికల్ పేట అగర్ గూడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్చెన్నూరి స్వామిఏతిరుపతి లను అరెస్టు చేయగా,కాగజ్ నగర్ మండలం ద్వారకా నగర్ కు చెందిన ఎన్నం అశోక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ప్రధాన నిందితురాకుమార్తెతో మృతుడు మాట్లాడుతున్నాడనే అనుమానం మరియు వ్యక్తిగత విభేదాల కారణంగా నిందితులు ముందుగానే పథకం వేసి హత్య చేసినట్లు తెలిపారు.నిందితులు మృతుడు సాగర్ ను కాగజ్‌నగర్‌కు రమ్మని పిలిచి,ఆటోలో ఎక్కించి ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామ శివారులోని పంట పొలాల వద్దకు తీసుకెళ్లి,దాడి చేసి గొంతు నులిమి హత్య చేశారు.అనంతరం అక్కడి నుండి పరారయ్యారు.సాంకేతిక మాధ్యమాల ద్వారా ఆధారాలు సేకరణ,విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు.నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పి తెలిపారు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న హత్య కేసు చేదనలో కృషిచేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు రహదారి భద్రత చర్యలను కట్టుదిట్టంగా చేపట్టాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 30 .(లోకల్ గైడ్) రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు రహదారి భద్రత చర్యలను కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ కోరారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి ఆయన" జిల్లా స్థాయి రహదారి భద్రత" సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా జిల్లాలో ఉన్న ఆయా రహదారులు, వాటిపై ఉన్న బ్లాక్స్ స్పాట్స్, ఇప్పటివరకు సంభవించిన రోడ్డు ప్రమాదాలు, సంభవించిన మరణాలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను పోలీసు శాఖ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ రహదారి భద్రతపై సమాజంలోని అన్ని వర్గాల వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "సురక్షితంగా చేరుకోండి "కార్యక్రమం పై ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ, మున్సిపల్ వార్డు సభల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అంతేకాక లైసెన్స్ రిజిస్ట్రేషన్, లైసెన్సు సేవా పోర్టల్ పై



కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉన్నందున ,హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. హైవే పెట్రోలింగ్, హైవేపై ప్రమాదాలు జరిగిన వెంటనే 20 నిమిషాల లోపు పోలీసు లతోపాటు, సంబంధిత శాఖల అధికారులు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ,పోలీసులు గుర్తించిన రహదారుల బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు సంభవించకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ఏప్రిల్ మొదటి వారంలోగా గుర్తించిన రహదారులపై బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ఇతర రహదారి అథారిటీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం తో పాటు, జిల్లా అధికార యంత్రం తీసుకున్న చర్యల వల్ల గడచిన 18 నెలల్లో ఆయా రహదారులపై బ్లాక్ స్పాట్ల సంఖ్య ను 58 నుండి 38 తగ్గించామని, అలాగే మరణాల సంఖ్య ఏడు శాతానికి తగ్గించగలిగామని తెలిపారు. ఇటీవల కాలంలో చాలామంది మైనర్ యువకులు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనివల్ల ప్రమాదాలు సంభవించేందుకు అవకాశం ఉందని ,అందువల్ల తల్లిదండ్రులు- టీచర్ల సమావేశంలో పాఠశాల విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ముకుందాపురం, మాడుగులపల్లి, నల్గొండ టౌన్, హాలియా, నకరేకల్, కొండభీమనపల్లి, దేవరకొండ, చింతపల్లి నుండి మాల్ తదితర రహదారులపై సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణకు కు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రహదారి ప్రమాదాల నివారణకు కృషిచేసిన అధికారులు ఇతర అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్పీలు అభినందన పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ ,జాతీయ రహదారులు ,మున్సిపల్ కమిషనర్లు, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు .

# ప్రజావాణిలో 11ఫిర్యాధులు....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పి నితికా పంత్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని,చట్టప్రకారం పరిష్కరించాలని సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ,ఎఎస్పీ,సిఐ లతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిస్థితి,పరిష్కారానికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తు ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని,బాధితులు,సమస్యలు ఉన్నవారు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

# గ్రామసభల నిర్వహణకు మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం.

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామ సభలకు సన్నాహాలు.
- గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి.
- పెద్దేముల్ ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్.



లోకల్ గైడ్/ తాండూర్ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, వచ్చే నెల 2వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటు చేయుటకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రతన్ సింగ్, పలువురు మాట్లాడుతూ... గ్రామసభలో వ్యవసాయ శాఖలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, ఇరిగేషన్ మరియు సోలార్ పంప్ సెట్ వినియోగం,ఆరోగ్యశాఖ వారి మహిళా మరియు శిశు సంరక్షణ, ఇమ్యునైజేషన్, ఆరోగ్యశాఖ చేపట్టు కార్యక్రమాలు వివరించడం. వెల్ఫేర్ స్కీమ్స్ కింద కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, సన్న బియ్యం కు బోనస్, మహాలక్ష్మి గ్యాస్ పథకం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొదలగు అంశాలను లబ్ధిదారుల వారీగా గ్రామసభలో వివరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక విద్యలో భాగంగా, బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం మరియు మధ్యాహ్న భోజనం అమలు వంటి వాటిపైన గ్రామసభలు నిర్వహించాలన్నారు. దీంట్లో భాగంగా, రోడ్డు సేఫ్టీ పై ఆవాహన కల్పించడం,మహిళా, శిశు సంరక్షణ, యువతకు క్రీడలు పై అవగాహన కల్పించడం.పర్యావరణం ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కల్పించడం మరియు మొక్కల పెంపకం పై అవగాహన కల్పించడం పర్యావరణాన్ని కాపాడడం వంటి అంశాలన్నీ గ్రామసభలో గ్రామస్తులకు క్లుప్తంగా వివరించి అన్ని శాఖల వారితో సమన్వయంతో గ్రామసభ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్, తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఏవో పవన్ ప్రీతం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్వేత, ఏపీఎం శివ, ఏపీవో నర్సింలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి. - గ్రామ సర్పంచ్ డివై నరసింహులు.



లోకల్ గైడ్/తాండూర్: గ్రామ అభివృద్ధికి అందరి సహకారంఅవసరమని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీసీ రోడ్లు, మురుగు కాల్వలు అవసరమైన ప్రదేశాలను గుర్తించాలన్నారు.నిధులు విడుదలైన వెంటనే ప్రాధాన్యతను బట్టి పనులు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా గ్రామాభివృద్ధి జరగాలని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లోపెద్దేముల్ అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ డివై ప్రసాద్, కార్యదర్శి లాలప్ప, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రుణాల రికవరీలో పిఎసిఎస్ వెనుకంజ.

- 1.92కోట్లకు గాను 32.40 లక్షలు రికవరీ.
- రైతుల నుంచి రావల్సిన రికవరీ సొమ్ము 1.60 కోట్లు.
- పంట నష్టం వల్ల రైతులు రుణాలు చెల్లించలేకపోయారు.
- పిఎసిఎస్ సెక్రటరీ రాజమౌళి.




లోకల్ గైడ్/తాండూర్: గ్రామీణ స్థాయిలో రైతులకు రుణాలు అందించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) ఇటీవల రుణాల రికవరీ విషయంలో వెనుకబడుతున్నాయి. రుణాలు ఇచ్చినప్పటికీ వాటిని సమయానికి తిరిగి వసూలు చేయడంలో సహకార సంఘం సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇది సహకార వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. ఇదిలా ఉంటే, పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మొత్తం 2400 మంది సభ్యులు ఉన్నారు. అయితే గత 2025 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్ నుంచి రైతులకు ఇచ్చినవి రుణం 1.92 కోట్లు. కానీ, రైతుల నుంచి రికవరీ చేసిన సొమ్ము కేవలం 32.40లక్షల మాత్రమే. ఇంకా కోటి 60 లక్షల రుణాలను రికవరీ చేయడంలో సహకార సిబ్బంది వెనుకంజలో ఉంది. ఈ సందర్భంగా సహకార సంఘం సెక్రటరీ రాజమౌళి, పిఎసిఎస్ పర్సన్ ఇంచార్జ్ ఎన్. రామకృష్ణ మాట్లాడుతూ... రైతుల నుంచి రావాల్సిన రూ .1.60 కోట్ల రుణాన్ని రికవరీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. అవసరమైతే అదనపు బృందాన్ని ఏర్పాటు చేసి తప్పకుండా రికవరీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా 2026- 27 దీర్ఘకాలిక వార్షిక బడ్జెట్ ఐదు కోట్లు కేటాయించి ఆమోదం పొందింది అన్నారు. దీంట్లో భాగంగా,4 కోట్లు స్వల్పకాలిక రుణాలకు కేటాయించడం జరిగింది. అదేవిధంగా 20 లక్షలు జీతభత్యాలు, రూ.1లక్ష స్టేషనరీ కి, 5 లక్షలు గోల్డ్ లోన్ కు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది, సంఘం సభ్యులు, రుణగ్రస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి.ఎన్ఆర్ఈజీఎస్, కింద రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంజూరు చేసిన రూ.4 లక్షల నిధులతో ఈ పనులను చేపట్టారు.ఈ పనులను ఎంపీడీఓ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని పనులను వేగంగా పూర్తి చేసి కాలనీ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజ్, గ్రామ సర్పంచ్ మల్లేశం, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, గ్రామ కార్యదర్శి గోపాల్, వార్డ్ సభ్యుడు సుధాకర్, గ్రామస్థులు తదితరులు, పాల్గొన్నారు.

# తై బజార్, వాటర్ ఫిల్టర్ వేలంపాట విజయవంతం.

- వేలంలో పంచాయతీకి రూ.6 లక్షల ఆదాయం.- తై బజార్, వాటర్ ఫిల్టర్ వేలంలో పోటాపోటీ.
- రూ.2 లక్షల 64వేల.500 కు తైబజార్ కైవసం చేసుకున్న రంగయ్య.- 3 లక్షల,21వేల...వాటర్ ఫిల్టర్ బోయిని బిచ్చప్ప కైవాసం. - వివరాలు వెల్లడించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి.




లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం గ్రామ సర్పంచ్ డివై. చిన్న నర్సింలు అధ్యక్షతన నిర్వహించిన తై బజార్, వాటర్ ఫిల్టర్ వేలంపాట ఎలాంటి బేషజాలకు తావు లేకుండా విజయవంతంగా ముగిసిందని ఉప సర్పంచ్ డివై ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లాలప్ప పేర్కొన్నారు. వేలంపాటలో తై బజార్, వాటర్ ఫిల్టర్ దక్కించుకున్న వాళ్లకు గ్రామ సర్పంచ్ నర్సింహులు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు వేలం పాటలో బోయిన వెంకటప్ప, ఎర్ర వెంకటకృష్ణ, బ్యాగరి శ్రీనివాస్, తలారి వెంకటేష్, రాహుల్, కుమ్మరి సాయిలు,చాకలి రంగయ్య, బోయిని బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పోటా పోటీగా సాగిన వేలంపాటలో చాకలి రంగయ్య తైబజార్ ను రూ,2 లక్షల,64వేల,500 వందలకు కైవసం చేసుకున్నారు. అనంతరం వాటర్ ఫిల్టర్ కు సంబంధించి నువ్వా నేనా అన్నట్లు సాగిన వేలంపాటలో బోయిని బిచ్చప్ప రూ.3 లక్షల,21 వేలకు వాటర్ ఫిల్టర్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డివై నర్సింలు మాట్లాడుతూ... వేలంపాటలో నిర్ధారించిన రేట్లకు లబ్ధిదారులు కట్టుబడి ఉండాలని అన్నారు. కూరగాయల సంతకు సంబంధించి ఒక దుకాణంకు రూ.32, వాటర్ ఫిల్టర్ రూ.10 మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే వేలంపాటలో దక్కించుకున్న ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాబట్టి నిబంధనలకు కట్టుబడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. అయితే వేలంపాట ద్వారా గ్రామ పంచాయతీకి సుమారు రూ.6 లక్షల ఆదాయం వచ్చినట్లు వివరించారు. గ్రామ అభివృద్ధికి వేలం ఆదాయ బలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ డివై ప్రసాద్,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఆంజనేయులు, మల్లప్ప, చాకలి రవి, వెంకటకృష్ణ, లక్ష్మణ్, అనురాధ, మైసమ్మ, డివై నర్సమ్మ, కవిత, కార్యదర్శి లాలప్ప, పంచాయతీ సిబ్బంది కారోబార్ నర్సిరెడ్డి, వర్కర్లు అంబరయ్య, శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ ఏడు నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ

## బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి.

అదనపు కలెక్టర్ ఎన్ రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ రవి అన్నారు, సోమవారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ,సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఏప్రిల్ ఏడు నుండి పదిహేను వరకు జిల్లాలోని ప్రభుత్వ , స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ తో పాటు కమిటీ సభ్యులతో కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు.ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేశన్,శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకొనుటకు చర్యలు తీసుకుంటామనిఅన్నారు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించిన అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకోవాలని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకావాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలోజిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, బాల సదనం సూపరింటెండెంట్ కళ్యాణి,జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు సిస్టర్ సిరియాక్సోషల్ వర్కర్ సంగి చైతన్య , ఔట్ రీచ్ వర్కర్స్ విజయ్ కుమార్, సుజాత, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టిజన్ కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి.

## ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించే వరకు ఆందోళన కొనసాగిస్తాం.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్):ఆర్టిజన్ కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆర్టిజన్ జేఏసీ నాయకులు కే రాజు, ఎన్ స్వామి, సాజిద్ భాష, సీతారాం నాయక్, నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు . ఎన్నో ఎన్నో ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో ఆర్టిజన్ కార్మికుల సమస్యలను గుర్తించినప్పటికీ కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మా బాధలను గుర్తించి న్యాయం చేయాలని కోరుతున్నారు. సోమవారం రాజేంద్రనగర్ విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు తమ విధులను బహిష్కరించి ఆర్టిజన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.... ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వము పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 2000 మంది ఆర్టిజన్ కార్మికులు 2010 సంవత్సరం నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం ఆయా ప్రభుత్వాలకు విన్నవిస్తున్నా ఏ ప్రభుత్వము పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన ఇంటి ఖర్చులతో తమకు వచ్చే వేతనం తో కుటుంబాలను కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతంగా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్, డివిజన్ పరిధిలోని సుమారు వందమంది ఆర్టిజన్ కార్మికులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'అరైవ్ అలైవ్'లో భాగంగా

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి30:అరైవ్ అలైవ్ రోడ్ భద్రత కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ ఆటో యూనియన్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఆటో నడిపేటప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, ఆటో సామర్థ్యం మేరకే ప్రయాణికులను ఎక్కించుకోవాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.అలాగే ప్రతి డ్రైవర్ దగ్గర డ్రైవింగ్ లైసెన్స్తో పాటు వాహనానికి సంబంధించిన పూర్తి పత్రాలు ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ అశోక్, కానిస్టేబుల్స్ అఖిల్, భాస్కర్, అబీబ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు కిట్టు, ఉపాధ్యక్షుడు వైకుంఠం మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు

## వేగం పెంచాలి:కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి30:సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమల స్థాపన అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులను శాఖల వారీగా ధృవీకరించాలని ఆదేశించారు.గతంలో పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకుని ప్రస్తుతం ఆసక్తి చూపని యూనిట్ల దరఖాస్తులను తొలగించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, డిటిసిపిఓ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, రవాణా, లీడ్ బ్యాంక్ తదితర శాఖల అధికారులు పాల్గొనారు



## ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో

## అర్హుల తొలగింపు - బలవంత వసూళ్లపై విచారణ చేయాలి

-వినతిపత్రం ఇస్తున్న సీ పీ ఐ (ఎం ) నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 30 : ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హులను తొలగింపు కు గురి అవుతున్నారని, ఇందిరమ్మ జాబితాలో లోని లబ్ధిదారుల నుండి వసూళ్ల పర్వ నడుసుందని దీనిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం:) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి సోమవారం ప్రజావాణిలో సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు సీపీఐ(ఎం) బృందం వినతిప్రతం అందించింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు మాట్లాడుతూ గ్రామసభలలో గుర్తించిన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలో రాజకీయంగా, అర్థిక లావాదేవిల పరంగా కొందరు ప్రజాప్రతినిధులు సవరణలు చేస్తున్నారన్నారు. ఇది సహించేది లేదని హెచ్చరించారు. ఇండ్ల మంజూరుకు రూ.30వేల నుండి రూ.50వేల వరకు కొందరు ప్రజాప్రతినిధులు బేరాలు సాగిస్తున్నారన్నారు. ఇలాంటి వసూళ్లతో గత ప్రభుత్వ అబాసుపాలై , ప్రజల అగ్రహానికి గురైందని గుర్తుచేశారు. నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎల్1లో ఇండ్లు నిర్మంచుకున్న వారికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి రూ.60వేల బిల్లులను వెంటనే మంజూరు చేయాలనికోరారు. ఇందిరమ్మ ఇండ్ల కు అక్రమ వసూళ్లు, అర్హులను జాబితాలో తొలగింపుపై అధికారులు విచారించి న్యాయం చేయాలని లేకుండా బాధితులను సమీకరించి అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం.

బాధిత సమస్యల సత్వర పరిష్కారానికి కృషి .

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 30. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ స్వయంగా విని స్పందించారు. ప్రజలకు న్యాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మొత్తం 45 మంది బాధితులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, ఇతర సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పి శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పి పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు ఆయన సూచించారు.

## రిటైర్డ్ కార్మికుల గ్రాట్యూటీ డబ్బులు ఇప్పించాలని వినతి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రాట్యూటి పై సీలింగ్ ఎత్తివేసి 20లక్షలకు పెంచిన తర్వాత రిటైర్డ్ కార్మికులు పనిచేసిన కాలానికి రావలసిన సర్వీస్ గ్రాట్యుటీ చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సోమవారం పలువురు రిటైర్డ్ కార్మికులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణి యజమాన్యం మొండిగా వ్యవహరిస్తు గ్రాట్యుటీ చట్టాన్ని కూడా పట్టించుకోకుండా ఏకపక్షంగా కార్మికులను మనోవేదనకు ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు.తమ సమస్యపై రామగుండం ఏఎల్సి,ఆర్ఎంసి సింగరేణి అనుసరిస్తున్న వైఖరిపై ఫిర్యాదు చేసామని,అయినప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్లుగా సింగరేణి యజమాన్యం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని అన్నారు.సింగరేణి నుండి రికవరీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు కూడా కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ అధికారి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పట్టించుకోకుండా సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని తెలిపారు.సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల అనుసరిస్తున్న ద్వంద వైఖరికి నిరసనగా సత్వరమే చర్యలు తీసుకొని,రిటైర్డ్ కార్మికులందరికీ రావలసిన గ్రాట్యుటీ బకాయిలు త్వరితగతిన ఇప్పించాలని కోరారు.గ్రాట్యూటీ ఇప్పించాలని వేడుకుంటుంటే సింగరేణి యాజమాన్యం క్వార్టర్లు ఖాళీ చేయాలంటు తమ డబ్బులు లక్షల రూపాయలు యాజమాన్యం వద్దే ఉంచుకుంటు తమకు అన్యాయం చేస్తుంటే సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీ డబ్బులు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళీధర్,ఎండి హనీఫ్,టి మణిరాం సింగ్,నామని వెంకటస్వామి,గుడి రాజయ్య,ఎం శంకరయ్య,మాయ మల్లయ్య,కూరపాటి గురవయ్య,సరియా,పిట్టల నరసయ్య,గాజుల రామకృష్ణ,కానుగంటి కుమారస్వామి,ఓదేలు,బొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎండను లెక్క చేయక

## సేవలందించిన విశ్రాంత ఉద్యోగులు, మహిళలు



భద్రాచలం : లోకల్ గైడ్ : శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భద్రాచలానికి విచ్చేసిన భక్తులకు భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విశేష సేవలు అందించారు. మార్చి 27న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దేశం నలుమూలల నుండి వచ్చిన యాత్రికులకు పెద్ద ఎత్తున ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు భక్తులకు కదంబం, వడపప్పు, పానకం, తాటి ముంజలు, చల్లటి మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లు, పుచ్చకాయ ముక్కలు తదితరాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ, ఆర్టీసీ, పేపర్ బోర్డు, కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులతో పాటు అనేకమంది మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు సామిల్లు ధనం, ఎం వీ ఎస్ నారాయణ, మాదిరెడ్డి రామ్మోహనరావు తదితరులు ప్రారంభించారు. మండుటెండను లెక్క చేయకుండా విశ్రాంత ఉద్యోగులు, మహిళలు అలసట చెందక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే ఎస్ ఎల్ వీ ప్రసాద్, కోశాధికారి డీ కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఉపాధ్యక్షులు ఎం హరినాద్, ఎస్ రాజబాబు, జీసీసీ కోటేశ్వరరావు, విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, సూరిశెట్టి కృష్ణ, బంధు నరసింహారావు, వీ రాంబాబు, పరిటాల సుబ్బారావు, శ్రీమన్నారాయణ, అక్కయ్య, బీ రాజు, యాటగాని సత్యనారాయణ, కొండలరావు, దుర్గాప్రసాద్, ఆర్టీసీ నాయకులు టీ ముత్తయ్య, ఐటీసీ నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మహిళల్లో ధారా నలిని, శిరీష, కళావతి, చలవాది కామేశ్వరరావు భార్య, దారా బాలాజీ కుటుంబ సభ్యులు కూడా సేవలందించారు. వీరితో పాటు మరెందరో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సేవలందించిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ నేతలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంఘం పిలుపునిచ్చినప్పుడు ఇదే విధంగా సహకరించాలని కోరారు.

## ఐడీఓసీ భవన సముదాయాల పన్ను చెల్లింపు

## బకాయిల చెక్ అందజేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):సోమవారం రోజున రూ.85.61 లక్షలు బల్దియాకు చెల్లింపుజీడబ్ల్యూఎంసీ / హన్మకొండ హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు తమకు ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించి బల్దియాకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ముగింపుకు కేవలం ఒక రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్న నేపథ్యంలో, మార్చి 31 అర్ధరాత్రి వరకు బల్దియా సేవా కేంద్రాలు నగరవ్యాప్తంగా పనిచేస్తాయని తెలిపారు.నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సమయానికి చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులో ప్రజల భాగస్వామ్యం నగర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు (అడ్మిన్) సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఆర్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దాహం తిర్చేందుకు వాటర్ ట్యాంక్ నిర్మాణం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని13వ వార్డు గాంధీనగర్,కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో పశువుల దాహం తీర్చేందుకు టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ వాటర్ ట్యాంక్ నిర్మించారు.స్థానికరైతుల కోరిక మేరకు వాటర్ ట్యాంకులో ప్రతి 4,5రోజులకు ఒకసారి పశువుల దాహం తీర్చడానికి గాంధీనగర్ గ్రామ పెద్దమనుషులు సహకరించడం అభినందనీయమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.వేసవికాలంలో పశువులు మంచినీటి కోసం అనేక అవస్థలు పడుతుంటాయని,పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్ల వద్ద తమకు తోచిన విధంగా పశువుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాట్లు చేసి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగనవేణి ఐలయ్య,నాగనవేణి చంద్రయ్య,అమ్ముల శ్రీనివాస్,నరేష్,గట్టయ్య,శంకర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనుల వద్ద రైతు సంఘంనాయకులు

-సీతారామ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చాలి

-అండర్ టన్నెల్ పనులు ప్రారంభించాలి

-ప్రాజెక్టు పూర్తికి ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలి

-సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించిన రైతు సంఘం



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, మార్చి 30 : ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి చీమలపాడు వద్ద అండర్ టన్నెల్ నిర్మాణం చేసే గుట్టల ప్రాంతాన్ని ఆదివారం తెలంగాణ రైతు సంఘం బఅందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు అందాలని మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం 100 రోజుల మహాప్రస్థానం గోదావరి జలాల సాధన పాదయాత్రతో దుమ్ముగూడెం ప్రాజెక్టు వెలుగులోకి వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్టు గా పేరుమారిన ఈ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా లో కామేపల్లి, కారేపల్లి, రఘునాధపాలెం, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కుసుమంచి మండలాల్లో భూములకు సాగునీరు అందించటం తో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించనుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గుట్టల వరకు ప్రధాన కాలువలు పూర్తి అయ్యాయని, ఖమ్మంజిల్లాలో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు వద్ద పనులు జరిగాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన పనులు లో కారేపల్లి మండలం చీమలపాడు, జూలూరుపాడు మండలం పాపకొల్లు గుంటల్లో 2 కిలోమీటర్ల అండర్ టన్నెల్ నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం దీర్ఘ కాలం పట్టే పనులు ప్రారంభం చేయకుండా కేవలం మట్టి కాలువలు, త్రవ్వకం చేయడం ఆశ్చర్య పరుస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం రూ.336 కోట్లు మాత్రమే కేటాయించారని, బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లోని ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాల అందించేందుకు భాధ్యత వహించాలన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ లో నిర్వాసిత రైతులకు వేరు వేరు భూమి ధరలు నిర్ణయించి పరిహారం అందించడం సరికాదన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికి ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు సేకరించిన భూమిలోని పంట ఫలసాయం రైతులకే చెందాలని దీనిపై మంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య, సూరపాక ధనమ్మ, దారవత్ వినోద్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'క్యూఆర్' రిఫ్లెక్టివ్ టేపుల నిబంధనను నిలిపివేయాలి

–రాజీవ్ రహదారి పై లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాస్తారోకో

–అనంతరం రవాణా శాఖ అధికారులకు వినతిపత్రం అందజేత



పెద్దపల్లి, మార్చి 30: (లోకల్ గైడ్)రవాణా వాహనాలకు తప్పనిసరి చేసిన క్యూఆర్' రిఫ్లెక్టివ్ టేపుల నిబంధనను ఉపసంహరించుకోవాలని, అలాగే పెరిగిన ఫిట్నెస్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షులు బారీ, రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రవాణా రంగాన్ని నమ్ముకుని వేల కుటుంబాలు జీవిస్తున్నాయని, ఐతే ఇటీవల ప్రభుత్వం వాహనాలకు క్యూఆర్ కోడ్ కలిగిన రిఫ్లెక్టివ్ టేపులను మరియు రేర్ మార్కింగ్ ప్లేట్లను ఫిబ్రవరి 20 నుండి తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులనుఎదుర్కొంటున్నామన్నారు.ఇప్పటికే డీజిల్ ధరల పెరుగుదల, విడిభాగాల ఖర్చులు, త్రైమాసిక పన్నులు, టోల్ చార్జీలు, పెరిగిన వాహన ఫిట్నెస్ ఛార్జీల భారంతో యజమానులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటికీ తోడుగా ఈ కొత్త నిబంధన అదనపు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విధానం అమలు ప్రక్రియలో లారీ యజమానులకు ఎన్నో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు తలెత్తి మోయలేని భారం అయ్యాయని తెలిపారు. ఈ రిఫ్లెక్టివ్ టేపుల వల్ల కలిగే ప్రయోజనం కంటే, వాటి సేకరణలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది యజమానులు ఈ నిబంధనల పట్లతీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఈక్యూఆర్ టేపుల నిబంధనను తక్షణమే నిలిపివేసి అదనపు భారం పడకుండా చూడాలని కోరారు. రాస్తారోకో చేస్తున్నా లారీ యజమానులతో మాట్లాడి ట్రాఫిక్ సీఐ అనిల్, పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్ లు రాస్తారోకోను విరమింప చేశారు. అనంతరం లారీ యజమానులు పెద్దపల్లి ఎంవిఐ స్వప్న, ఏఎమ్ విఐ వంశీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోడిసిఎం అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ అలీ, సెక్రటరీ బాలాజీ, ఖాజోద్దీన్, బసంత్ నగర్ అధ్యక్షులు మేకల సదానందం , ప్రధాన కార్యదర్శి మాదాసు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మేకల నరసయ్య, గోదావరిఖని అసోసియేషన్ అధ్యక్షులు సత్తయ్య, సుల్తానాబాద్ అధ్యక్షులు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి బుర్కా సతీష్ వైస్ ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, ధర్మారం అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ.....



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంబలి పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలు,కూలీలు,ఆటో డ్రైవర్లు,బాటసారులు,చిరు వ్యాపారస్తులకు 4వ రోజు దాత కీర్తిశేషులు హరి కిషన్ సోనీ కుటుంబ సభ్యుల సహకారంతో అంబలి పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.దాతల సహకారంతో ప్రతిరోజు సుమారు 400 మందికి ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు గెల్లి జయరాం యాదవ్,నాగుల లింగయ్య,గురు స్వామి,గరిగె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో మంచిర్యాల జిల్లాకు చెందిన పలువురు యువకులు పెద్ద ఎత్తున సోమవారం ఆ పార్టీలో చేరారు.మంచిర్యాల జిల్లా భీమిని మండలం నుండి జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మేడి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ భారీ చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎటకారి అజయ్,రాపల్లి తిరుపతి,ఎటకారి సత్తయ్య,పెసరి వినోద్,బొగ్గుల విక్రమ్,పెసరి అంజన్న,ఎటకారి శ్రీశైలం,జైపూర్ మండలానికి చెందిన కారుపాకల రాకేష్,చిప్పకుర్తి సంపత్ తదితరులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మేడి రాజశేఖర్ మాట్లాడుతు కవిత నాయకత్వంలో తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాల పరిరక్షణకు,అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్,రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.


## పదవి విరమణ అనంతరం
## జీవితం సజావుగా సాగాలి -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



సుల్తానాబాద్, మార్చి 30:- (లోకల్ గైడ్)పూసాల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మిర్యాల సుజాత పదవి విరమణ అనంతరం జీవితం సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకాంక్షించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం పూసాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన హెడ్ మాస్టర్ కు సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పూసాల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మిర్యాల సుజాత తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎదురయ్యే సమస్యలను చిరునవ్వుతో ఎదుర్కొన్నారని తద్వారా మంచి ఫలితాలను రాబట్టగలిగారని అన్నారు. పదవి విరమణ పొందిన తరువాత మంచి ఆరోగ్యంతో జీవితంలో ఏర్పర్చుకున్న లక్ష్యాలను సాధించాలని, ప్రశాంతమైన జీవితం గడపాలని, సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు.అనంతరం పదవి విరమణ పొందుతున్న పూసాల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మిర్యాల సుజాత ను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,ప్రజావాణి కార్యక్రమానికి 138 అర్జీలు ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గృహ సముదాయాల బ్లాక్‌ల గుర్తించి సి.యం.యం.ఎ.ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జనగణన పనులను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలి

అధికంగా ఎన్యుమేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలి





పెద్దపల్లి, మార్చి 30:(లోకల్ గైడ్)జన గణన-2027కు సంబంధించి గృహ సముదాయాల బ్లాకులు (హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు) గుర్తించి సి.యం.యం.ఎ.ఎస్ (సెన్సస్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతీ హోలికెరి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జనగణన-2027పై పలు సూచనలు చేశారు.మే 11 నుండి ప్రారంభం కానున్న జనగణన-2027 కోసం అన్ని జిల్లాల్లో అవసరానికి మించి 10 శాతం అధికంగా ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి నియమించాలని డైరెక్టర్ ఆదేశించారు. నియమితులైన సిబ్బంది వివరాలను సి.యం.యం.ఎ.ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు.జనాభా ఆధారంగా రెవెన్యూ గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లను ముందుగా రూపొందించి, వాటి ప్రకారం హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇళ్ల వివరాలను సేకరించి హౌజ్ లిస్టింగ్ చేయాలని, పోర్టల్ ద్వారా ఈ ప్రక్రియపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ప్రతి హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లో 700 నుండి 850 వరకు జనాభా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా బ్లాక్‌లు రూపొందిస్తే ఇళ్లు మిస్ అయ్యే ప్రమాదం లేదా జనాభా అసమానతలు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.స్పందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి హౌజ్ లిస్టింగ్ పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేయడంతో పాటు, ఎన్యుమేటర్లు మరియు సూపర్వైజర్లను 10 శాతం అధికంగా నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, కలెక్టరేట్ సూపరిండెంట్ కుమారస్వామి, ఈ.డి.యం. కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధనకు యువత కదలాలి

....పి.వై.ఎల్ పిలుపు

కావడి గుండ్ల గ్రామంలో కాగడాల ప్రదర్శన



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : భారత దేశ విముక్తి కోసం నూనూగు మీసాల ప్రాయంలోనే ఉరికొయ్యలను ముద్దాడిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాలు వెలకట్టలేనివని, వారి ఆశయాల సాధనకై నేటి యువతరం పోరాటాల్లోకి రావాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) పిలుపునిచ్చింది. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని కావడిగుండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కావడిగుండ్ల గ్రామంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం అనంతరం గ్రామంలో భారీ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ??ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుత కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ ఉద్యమ వీరుల ఆకాంక్షలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా వంటి అగ్రరాజ్యాలకు తాకట్టు పెడుతూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ, పౌరుల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతులపై అర్బన్ నక్సల్స్ ముద్ర వేసి అక్రమంగా జైల్లో నిర్బంధించడం అప్రజాస్వామికమని వారు పేర్కొన్నారు. ??నూతన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని నిర్వీర్యం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. పాఠ్యపుస్తకాల నుండి జాతీయ వీరుల త్యాగాలను, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, అశాస్త్రీయమైన మనువాద భావాలను చొప్పిస్తున్నారని ఆక్షేపించారు. ?మరోవైపు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యకు 15% నిధులు ఇస్తామని హామీ ఇచ్చి, బడ్జెట్‌లో కేవలం 8.23% మాత్రమే కేటాయించి విద్యార్థులను వంచించారని అన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ?నిజమైన దేశభక్తులైన భగత్ సింగ్, అష్ఫాకుల్లా ఖాన్, ఆజాద్, చంద్రశేఖర్, ఉద్దమ్ సింగ్ వంటి వీరులు ఆశించిన సమసమాజ స్థాపన కోసం యువత ఏకం కావాలని వారు కోరారు. ?విద్య, ఉద్యోగ, ఉపాధి హక్కుల కోసం పోరాడాలని, ?కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకోవాలని, ?ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధోన్మాద దాడులను ఖండించాలన్నారు. ?రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్చి 23 నుండి 31 వరకు నిర్వహించే భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, గ్రామపంచాయతీ సర్పంచి బాడిశ లక్ష్మణరావు, ఉపసర్పంచ్ మడకం మంగరాజు, వార్డ్ మెంబర్లు కంగాల వంశీ కుమార్, పోతన సుధాకర్, వాసం పోతురాజు, మాజీ సర్పంచులు కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణరావు, కంగాల కన్నయ్య, మడకం ముత్యాలరావు, కుంజ భీమయ్య, పి.వై.ఎల్ నాయకులు కబ్బడి వీరస్వామి, కంగాల వెంకటేష్, మడకం దుర్గారావు, సోడె లక్ష్మణరావు, కొమరం లక్ష్మణరావు, సోడే పౌల్ రాజ్, కుంజా వెంకటేష్, కంగాల సైదమ్మ, కారం నీలిమ, తెల్లం సత్యం, కనితి జగ్గయ్య మరియు గ్రామీణ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ కార్యకర్తల ధర్నా

- ఆశా వర్కర్లు తో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శాపం
- రాష్ట్రవ్యాప్తంగా ఆశాల పోరాటం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం
- పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి ఆశ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిగణించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయం
- బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య




లోకల్ గైడ్ తెలంగాణ, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ఆశా వర్కర్ల ధర్నా బిఆర్ టి యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్లకి 18 వేల రూపాయలు నెలకు ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీ ఎందుకు నిలబెట్టుకోలేరని కృష్ణయ్య ప్రశ్నించారు?టిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ గారు పెంచిన జీతాలు ఇవ్వడానికే, మూడు, మూడు, నెలలు పెండింగ్లో పెడుతున్నారని ఇలా అయితే ఆశా కార్యకర్తలు ఎలా బతుకగలుగుతారని? కృష్ణయ్య ప్రశ్నించారు. 28వ తారీఖున తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం (బిఆర్టియు అనుబంధం) అలాగే బి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించిన బి ఆర్ టి ఓ నాయకులను, ఆశ నాయకులను, ఆశా కార్యకర్తలను, ఎక్కడికక్కడ, జిల్లాలల్లో ,హైదరాబాద్ లో అక్రమంగా, దౌర్జన్యంగా, బలవంతంగా, ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, మహిళలని చూడకుండా అనేక పోలీస్ స్టేషన్లో నిర్బంధించి, అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బి ఆర్ టి యు. తెలంగాణ ఆశ యూనియన్ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా బీఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ ... ఇందిరమ్మ రాజ్యమంటే మహిళలను వేధించడమేనా అని కృష్ణయ్య ప్రశ్నించారు? మార్చి 11వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు సంపూర్ణంగా సమ్మె చేస్తుంటే, పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలు ఇవ్వకుండా, అలాగే పెంచుతామన్న 18000/- రూ జీతం పెంచకుండా., ఆశాల సమస్యల పట్ల ఏ మాత్రం పరిష్కార దిశగా చర్యలు తీసుకోకపోగా, కక్ష సాధింపు చర్యలకు దిగడం, పట్ల ఆశా కార్యకర్తలు ఆగ్రహానికి, గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలు చనిపోతే కనీసం వాళ్ళని, వాళ్ళ కుటుంబాలను, ఆదుకోవడానికి 50 లక్షల బీమా, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు అందరూ పేదవారని, వాళ్ళ జీతాలు అతి తక్కువ అని, వారికి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జిల్లాలోని అనేక పీహెచ్సీలల్లో డాక్టర్లు, నర్సులు ,ఆశా కార్యకర్తల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ,డ్యూటీలు చేయాలని ,ఒత్తిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, తీవ్ర పరిణామాలు, ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా, మనుగడ సాగించలేదని, గుర్తు చేశారు. ఒకవేళ కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు, రైతుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలు, మహిళల సమస్యలు ,ఇంకా అనేక రంగాల ప్రజల సమస్యలు, పరిష్కరించకుంటే, ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మట్టిలో కలవడం ఖాయమని, హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలకోరు ముఖ్యమంత్రి అని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అబద్ధాలు మాట్లాడుతూ కాలం వెళ్ళదీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి కార్మికుల సమస్యలను చూసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం మూడు నెలల పెండింగ్ వేతనం 50 లక్షల ప్రమాద బీమా గ్రామాల్లో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు జిల్లాలో అధికారుల రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆశాల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశ) యూనియన్( పి ఆర్ టి యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు మంజుల, జిల్లా కార్యదర్శి అనిత, ఇందిరా, శ్యామల, అనురాధ, జ్యోతి నరసమ్మ, జమునా బాయి. విజయలక్ష్మి లావణ్య రాధిక లక్ష్మి అనూష , అనిత మరియు జిల్లాలోని ఆశా కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అక్రమ ఎర్ర రాయి ట్రాక్టర్ పట్టివేత.

- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.

లోకల్ గైడ్/ తాండూర్: ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్ర రాయిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రామ్ సింగ్ తాండా శివారులో రెండు ఎర్రరాయి ట్రాక్టర్లను ఆపి అనుమతులు ఉన్నాయని అడగగా, ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సంబంధిత రెండు ట్రాక్టర్ల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వెల్లడించారు.కాగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రరాయి, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోండి: జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి30:ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి సమర్పిస్తున్న దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హతల మేరకు వెంటనే పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 200 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఏఓ రాజ్ కుమార్ మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్ తెలంగాణ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం లో ప్రజల నుండి 186 పిర్యాదులు స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారులదే బాధ్యత అని,ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో తెలిపిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్డీఏ, విద్యుత్ శాఖ, భూసమస్యలు , భూ సేకరణ విభాగాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన పూర్తి చేయాలి...డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి



హైదరాబాద్/హనుమకొండ ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):జనగణన--2027 తొలి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి సూచించారు.హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, మ్యాపింగ్, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు. దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.మే 11 నుంచి



జూన్ 9 వరకు ఇండ్ల గణన కొనసాగుతుందని, ప్రతి కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి 300 ఇళ్లకు లేదా 750--800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఓ సత్య నారాయణ రెడ్డి, జిడబ్లుఎంసి సిటి ప్లానర్ రవీందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల ఆవశ్యకతపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కావ్య

తెలంగాణకు కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో అన్యాయం



న్యూఢిల్లీ /హనుమకొండ ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు (ఎజు×ం) పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల సంఖ్య, వరంగల్‌లో వాటి స్థితి, 2023-25 కాలానికి మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (+జు=), నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారుల వివరాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు.ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానంలో తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని, వరంగల్ నియోజకవర్గంలో ఒక్క ఎన్ఐటి మాత్రమే ఉందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాల్లో వరంగల్‌కు ఒకటే కేటాయించడం కూడా కేంద్ర వైఖరిని స్పష్టంగా చూపుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి (+జు=) దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి తగిన మౌలిక వసతులు, సంస్థలు అందకపోవడం రాష్ట్ర యువతకు నష్టం కలిగిస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఎన్ఐటివరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డిమాండ్ చేశారు.కేంద్రం ప్రకటిస్తున్న పథకాలు కాగితాలపైనే మిగిలిపోకుండా, తెలంగాణలో భౌతికంగా సంస్థల రూపంలో కనిపించాలన్నారు.వరంగల్ వంటి అర్బన్-రూరల్ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకుని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 30 .(లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్గా బాధ్యతలు చేపట్టిన శివ్ ప్రతాప్ శుక్లా ని లోక్ భవన్ లొ సోమవారం ఉదయం నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకే తో సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ గత కొన్ని సంవత్సరాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు ,కోవిడ్ లో చేసిన సేవలు, యూత్ వాలంటీర్స్ సేవలను, బ్లడ్ క్యాంప్స్ ,మహాప్రస్థానం వెహికల్, పేదలకు తక్కువ ధరలోనే జనరిక్ మందులు తదితర సేవల గురించి గవర్నర్ కి వివరిస్తూ జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదివాసులు (ట్రైబల్ ఏరియా) ఉన్నటువంటి దేవరకొండ డివిజన్ ని పర్యటించవలసిందిగా ఆహ్వానించడం జరిగింది . గవర్నర్ స్పందిస్తూ తప్పకుండా దేవరకొండ ప్రాంతాన్ని పర్యటిస్తానని జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని త్వరలోనే జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సందర్శిస్తానని అదేవిధంగా జిల్లాలో ఉన్న యూత్ వాలంటీర్స్ సేవలను ఉపయోగించుకోవాలని పలు సూచనలు సలహాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కొర్ర రాజన్న, ట్రాన్స్కో ఎంప్లాయిస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్.



హనుమకొండ టౌన్ మార్చి30(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీవీఏఈ జేఏసీ ట్రాన్స్కో వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన సమ్మె పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నాకు జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 327 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్, టీఆర్వీకేఎస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మాద దేవేందర్ రెడ్డి, బీఎంఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టిసన్, అన్మన్డ్, పీస్ వర్క్ కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తక్షణమే యాజమాన్యం జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 327 యూనియన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, టీఆర్వీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్రపాల్, ఎన్పీడీసీఎల్ సెక్రటరీ బండారి ప్రభాకర్, కోటి, సదయ్య, ఓదెలు, బీఎంఎస్ నాయకుడు రమణారెడ్డి,బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు రంగు సత్యనారాయణ, చంద్రమౌళి, 1104 యూనియన్ నాయకులు హరిహరచారి, సురేష్, జేఏసీ ట్రాన్స్కో రాష్ట్ర కన్వీనర్ కదికొండ వెంకటేష్, హనుమకొండ జిల్లా చైర్మన్ రాంబాబు, అన్మన్డ్ కార్మిక నాయకులు బిక్షపతి, ఎన్. రాంబాబు, పూర్ణచారి, వరుణ్, ప్రవీణ్, ట్రాన్స్కో చైర్మన్ శ్రీనాథ్, ఉమ్మడి జిల్లా ట్రా న్స్కో చైర్మన్ ఐలయ్య, కన్వీనర్ కొర్ర రాజన్న, కోకన్వీనర్లు సృజన, రాజేష్, ఎన్పీడీసీఎల్ నాయకులు శ్రీధర్, సాగర్, సతీష్, శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ రెండవ తారీఖున వంటావార్పు. విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికులు తమ సమస్యల పరిష్కరించాలని అన్మన్డ్, పీస్ వర్క్ కార్మికులు, సబ్ స్టేషన్ ఆపరేటర్లు, ట్రాన్స్కో ఉద్యోగులు నిరసనగా ఏప్రిల్ 2వ తారీఖున జిల్లా వ్యాప్తంగా ట్రాన్స్కో కేంద్రాలలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రాన్స్కో ఎంప్లాయిస్ కన్వీనర్ కొర్ర రాజన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో లలో గ్రేడ్ ల వారిగా పని చేసే ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# రెండో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..

కౌన్సిలర్ ఎరుకలి భీమయ్య..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఉన్న రెండో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని రెండో వార్డ్ కౌన్సిలర్ ఎరుకలి భీమయ్య. అన్నారు. సోమవారం రెండో వార్డులో తాగునీటి ఎద్దడి ఉన్నందున ఈ విషయాన్నికాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి. త్రాగునీటి బోరు మరమ్మతులు చేసి వాటర్ ట్యాంకిని శుభ్రంగా చేసి అక్కడ విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటుచేసి తాగునీటిని ఏర్పాటుచేసి నీటిని సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు దీంతో ఆ వార్డులో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.రెండో వార్డులో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం..

దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి సప్తవ మహోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవం. సోమవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా కన్నుల పండుగగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వెలసిన శ్రీ ఈశ్వర వీరప్పయ్య సామి మహోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు స్వామివారి విగ్రహాన్ని స్వామి వారి వ్రతంపై కూర్చోబెట్టి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా గోవిందా గోవిందా అంటూ ప్రత్యేక భజనలు చేస్తూ సన్నాయి మేళాల మధ్య భక్తులు ప్రజలు, మహిళలు యువకులు స్వామి వారి వ్రతాన్ని తాడుతో లాగుతూ ఊరేగింపు చేశారు. అనంతరం భక్తులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు, మరి కొంతమంది భక్తులు గండ దీపం, ఈ ప్రత్యేక పూజలను చేసి తమ కోరికలను కోరారు, అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు భజన పరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబంధనలకు పాతాళం... అనుమతులు లేకుండా టాటి నగర్ గ్రామంలో బుద్ధని మందిరం నిర్మాణం -- అధికారులు మూగబోయిన వైఖరిపై ప్రజల ఆగ్రహ జ్వాలలు

గ్రామపంచాయతీ కార్యదర్శి జారీచేసిన నోటీసులను చెల్లాచెదురయ్యేలా విసిరేసిన కమిటీ...

ఫిర్యాదులు పెడితే ఫైళ్లలోనే పూడ్చిపెట్టిన అధికారులు

టాటి నగర్ మార్చ్ 30 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండల పరిధిలో తాటి నగర్ గ్రామంలో జరుగుతున్న ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చట్టాలు, నిబంధనలు అన్నీ పక్కన పెట్టి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే బుద్ధమందిర నిర్మాణం సాగుతుండటం తీవ్ర వివాదానికి దారితీసింది. స్థానికంగా ఇది కేవలం నిర్మాణం కాదు---అధికార యంత్రాంగం వైఫల్యానికి ప్రతీకగా మారిందని గ్రామస్తులు ఆగ్రహంతో చెబుతున్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ అక్రమ నిర్మాణంపై స్పష్టమైన నోటీసులు జారీ చేసినప్పటికీ, వాటిని కమిటీ సభ్యులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నోటీసులు ఇచ్చినా పట్టించుకోకుండా నిర్మాణాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడం చట్టంపై తెగువగా వ్యవహరించినట్లేనని స్థానికులు విమర్శిస్తున్నారు. “ఇది చట్టాన్ని సవాల్ చేయడమే” అని కొందరు గ్రామస్తులు మండిపడుతున్నారు.ఇదే విషయంపై సంబంధిత ఎంపీడీవోకు, జిల్లా స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందించినప్పటికీ, ఎలాంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిర్యాదులు చేయడం వృథా అనిపించేలా అధికారుల నిర్లక్ష్యం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు తీసుకుని నిర్మాణం చేపట్టాలని పదేపదే కోరినా, అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తిగా మౌనంగా ఉండటంతో కమిటీ సభ్యులు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమితమా? అనే ప్రశ్న ఇప్పుడు గ్రామంలో మారుమోగుతోంది. “అధికారుల నిర్లక్ష్యం ఉంటే ఎవరైనా ఏదైనా చేసుకోవచ్చా?” అని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణం కొనసాగుతుండటం వల్ల భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ఘటనలకు మార్గం సుగమమవుతుందనే భయం వ్యక్తమవుతోంది. చట్టపరమైన వ్యవస్థ బలహీనపడితే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఇక గ్రామస్తులు స్పష్టంగా చెబుతున్నారు---తక్షణమే ఈ నిర్మాణాన్ని నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. అవసరమైతే ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రకటిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటారా? లేక ఇదీ మరో ఫైల్‌లో మగ్గిపోతుందా? అన్నదే ఇప్పుడు తాటి నగర్ గ్రామ ప్రజల ఎదురు చూపుగా మారింది.

# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు..

దేవరకద్ర ప్రతి యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, వాటి వల్ల శారీరక మానసిక మరియు సామాజిక సమస్యలు ఎదురవుతున్నాయనిహైదరాబాద్ డి.ఎస్.పి రమేష్ కుమార్ దేవరకద్ర ఎస్ఐ నాగన్న విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ,డ్రగ్స్ అలవాటు భవిష్యత్తును నాశనం చేస్తుందని, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లతో పాటు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో. ఫారెస్ట్ స్పెషల్ అధికారి మమ్మద్ అజాజుల్లా, దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ బలరాం, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి... సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్..

దమ్మపేట మండల కేంద్రంలో ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల హామీలు వాగ్దానం 18 వేల రూపాయల అమలు చేయాలని అడిగితే రాష్ట్ర ప్రభుత్వానికి నేరంగా అగుపిస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. రాష్ట్ర రాజధానిలో ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్, ఇతర నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత అధ్యక్షతన జరిగిన సభలో అర్జున్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని కానీ వారికి ప్రతినెలా సక్రమంగా పారితోషకాలు అందటంలేదని అన్నారు. గత ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశించిన ఆశలకు నిరాశే ఎదురైందని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరిరఘు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఐక్యతతో పోరాడటమే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శారద రాధా శ్రీలత సంధ్య రజిని రమణ నాగమణి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్,డ్రగ్స్,గంజాయిని పారదోలాలి..

డి.ఎస్.పి రమేష్ కుమార్

నేటి సమాజంలో యువత డ్రగ్స్,బెట్టింగ్, గంజాయి లాంటి మత్తు పానీయాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని హైదరాబాద్ డిఎస్పి రమేష్ కుమార్ కోరారు. సోమవారం మండల పరిధిలోని డోకుర్ గ్రామంలో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడ్డ యువత నడుమంత్రం తమ విలువైన ప్రాణాలతో చెలగాటం ఆడుతూ,జీవితాలను సైతం నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాంటి మత్తు పదార్థాల వాటి జోలికి వెళ్లకూడదని, ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నాగన్న, ఎంఈఓ బలరాం, సర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యుడు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమట్టి వ్యాపారాన్ని నిలుపుదల చేయండి..

దేవరకద్ర మండల పరిధిలోని గ్రామ శివారులో సర్వేనెంబర్ 177లో ఉన్న కటిక రాళ్ల గుట్ట నుంచి అక్రమంగా కొందరు ఎర్రమట్టిని వ్యాపారం చేసుకుంటున్నారని అట్టి వ్యాపారాన్ని వెంటనే నిలుపుదలచేయాలని కోరుతూ సోమవారము ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమ శ్రీకాంత్ యాదవ్, ఒక వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. గతంలో ఇదే సర్వే నెంబర్ లో ఆరు ఎకరాల భూమిని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కొరకు కేటాయించడం జరిగినది. ఈ భూమిలో నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే టిప్పర్ల ద్వారా కొందరు ఎర్రమట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇదివరకే స్థానిక తహసిల్దార్ దీపికకు ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అయినా కూడా వ్యాపారులు అక్రమంగా ఎర్ర మట్టి తీయడం ఆగడం లేదని ఆయన తెలిపారు. ఎర్రమట్టి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆయన కోరారు.

# గంజాయి రవాణా దారుల అరెస్టు రిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి అశ్వాపురం మండలం గొల్లగూడెం వద్ద నిన్న సాయంత్రం వాహన తనిఖీలలో భాగంగా గంజాయి రవాణా దారులతో కూడిన కారుని పట్టుకోవడం జరిగింది దానిని చెక్ చేయగా అందులో 57500 రూపాయల విలువైన ఒక కేజీ 150 గ్రాముల గంజాయిని కనుగొనడం జరిగింది. హైదరాబాద్ కు చెందిన ముస్తాపూర్ రాహుల్ ,ముస్తాపూర్ ప్రశాంత్, బిత్తిరి విజయ్ కుమార్ మరియు యోగేంద్ర జాదవ్ అనువారు మల్కానగిరి జిల్లా కోరుకొండకు వెళ్లి అక్కడ నుంచి వచ్చే క్రమంలో తమతో పాటుగా గంజాయిని తీసుకువచ్చినారు . వారి యొక్క వాహనమును తనిఖీ చేసే క్రమంలో అనుమానాస్పదంగా వ్యవహరించడంతో అట్టి వాహనమును ఎస్ఐ రాజేష్ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. దీనికి సంబంధించి పై నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగింది . అలాగే కారు సీజ్ చేయడమైనది. సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని .అక్రమవ్యాపారాలు, వ్యవహారాలను ఏ..మాత్రం సహించేది లేదని.అత్యంత కఠినంగా వ్యవహరించి కఠిన శిక్షలు పడేలా చేస్తామని. ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని.ఇక పైన అశ్వాపురం మండలంపై సూక్ష్మపరిశీలన ఉంటుందన్నారు..గంజాయి, మత్తుమందుల పేరు ఎక్కడ వినిపించినా, ఎవ్వరు వాడుతున్న, అమ్ముతున్న వారి అడ్రస్ తెలిసిన మరుక్షణం పోలీస్ శాఖ తీవ్రంగా స్పందిస్తుంది. ఎవరికైనా గంజాయి కి సంబంధించిన సమాచారం తెలిసిన డయల్ 100 కి గాని ఎస్ హెచ్ ఓ అశ్వాపురం 8712682093 కి గాని తెలియజేయాలన్నారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలుఏర్పాటు చేయాలి...

సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి....

సత్తుపల్లి ఆర్సి / మార్చి30( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్):ప్రస్తుతం పండించిన వేసంగి పంటకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని సన్న ఒడ్లుకు బస్తాకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం ఆరబోసి వర్షం వస్తుందేమో అని భయంతో రైతులు బిక్కుబిక్కుమంటూ ఏమీ చేయలేక ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని దీని గమనించి ప్రభుత్వం వెంటనే ప్రతి గ్రామంలో దాన్యం కొనుగోలుకేంద్రం ఏర్పాటు చేసి రైతుల యొక్క ధాన్యాన్ని కొనుగోలు చేసి తా 500 రూపాయలు బోన్స్ చెల్లించాలని అయినా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కస్తూరి నరసింహారావు, దండు రాజా, జల్లిపల్లి రమణయ్య, కస్తూరి రాంబాబు తోట రాంబాబు, పైగా నరసింహారావు జల్లిపల్లి సత్యనారాయణ, కొండారు శ్రీను తదిత రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తాం



తిరుపతి : పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి గృహ ప్రవేశాలు చేస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చామని, డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సోమవారం తిరుపతి జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పుదూరులోని టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్కులు, వాకింగ్ ట్రాక్ ఇతర మౌలిక సదుపాయాలతో ఈ గృహ సముదాయాలను నిర్మించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ .... అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. " గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు యత్నించింది. పేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించింది. పోలవరాన్ని నాశనం చేసింది. గోదావరి పుష్కరాల కంటే ముందే.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. ఎపి కి సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మత్స్యకారులకు ఉపయోగపడాలి. వేట నిషేధం సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20 వేలకు పెంచాం. సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నాం. సాంకేతికతతో ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నాం. మనమిత్ర, వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. నిన్ననే అమరావతి రాజధానిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. చట్టం రూపుదాల్చాక రాజధానిని ఎవరూ కదల్చలేరు. హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతాం. 63 లక్షల మందికి మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమం అందిస్తున్నాం" అని చంద్రబాబు ప్రసంగించారు.

## ఏప్రిల్ 1 నుంచి జనాభా గణన మొదటి దశ : ఆర్‌జిఐ



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 2027 జనాభా గణన మొదటి దశ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుందని భారత రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజరు కుమార్ నారాయణ్ సోమవారం తెలిపారు. ఈ జనాభా గణన ప్రక్రియ రెండు దశలో జరుగుతుందని, ఈసారి గణనను డిజిటల్‌గా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నారాయణ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో 31 లక్షల మంది డేటా సేకరించే అధికారులు, పర్యవేక్షకులు, లక్షకు పైగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే జనగణన అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈసారి అదనంగా, నివాసితులు తమ వివరాలను వారే స్వయంగా నమోదు చేసుకోగలిగే సదుపాయం కల్పించారు. ఈ సదుపాయం కేవలం దేశంలో నివసించే వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అయితే రెండో దశ ఎప్పుడు ప్రారంభమవుతుందో కొన్ని నెలల్లో తెలియజేస్తామని నారాయణ్ పేర్కొన్నారు. ఈ దశలో కులాన్ని కూడా లెక్కిస్తారు. ఎందుకంటే దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే కుల లెక్కింపు పద్ధతిని ఇంకా ఖరారు చేయలేదు. రెండవ దశలో మతాన్ని కూడా లెక్కిస్తారు అని నారాయణ్ అన్నారు. జనాభా గణన అధికారులు డేటా సేకరణకు వ్యక్తిగత మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తారని, స్వీయ గణన పోర్టల్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని దీనికోసం 16 అంకెల ఐడిని జారీ చేస్తారని ఆయన తెలిపారు. గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు సమాచారాన్ని సరిచూసుకోవడానికి వీలుగా ఆ ఐడిని వారికి చెప్పాలి. ఈ ప్రక్రియలో ఎలాంటి పత్రాలు లేదా రుజువులు సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. జనాభా గణన సమాచారం గోప్యంగా ఉంటుంది. ఎవరితోనూ పంచుకోబడదని ఆయన హామీఇచ్చారు. అలాగే ప్రజలు తమ సమాచారాన్ని నిజాయితీగా పంచుకోవడం అత్యవసరం. జనాభా గణన సమయంలో అందించిన డేటాపై దర్యాప్తుకు ఆస్కారం లేదు అని నారాయణ్ అన్నారు. 2021లో కోవిడ్ కారణంగా జనాభా గణన వాయిదా పడింది. దీంతో 2011 తర్వాత జరుగుతున్న మొదటి జనగణన కావడం గమనార్హం.

## నామినేషన్ వేసిన స్టాలిన్, విజయ్



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. టీవీకే అధినేత, సినీనటుడు విజయ్ ఎన్నికల నామినేషన్ దాఖలు చేశారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎంకే స్టాలిన్ ఇవాళ (మార్చి 30) కోలతూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ స్థానం నుంచే ఆయన 2011, 2016, 2021 ఎన్నికల్లో గెలిచారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే స్టాలిన్ రోడ్ షో నిర్వహించారు. కోలతూర్ నియోజకవర్గంలో చేయాలనుకుంటున్న అభవృద్ధి పనులపై స్టాలిన్ ఓ పుస్తకం విడుదల చేశారు. "మేము భారీ విజయం సాధించనున్నాం. గత మూడు ఎన్నికలతో పోల్చితే ఈ సారి మరింత భారీగా మద్దతు కనపడుతోంది. ఇది యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్. తమిళనాడు ఢిల్లీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. ఈ సారి భారీ విజయం సొంతమవుతుంది" అని స్టాలిన్ చెప్పారు. డీఎంకే రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో 164 స్థానాల్లో పోటీ చేస్తుంది, 70 స్థానాలు మిత్ర పార్టీలకు సర్దుబాటు చేసింది. కాంగ్రెస్ పార్టీకి 28, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ)కి 5, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) (సీపీఐఎం)కి 5, వీసీకేకు 8, ఎండీఎంకేకు 4 స్థానాలు కేటాయించింది. ఇతర చిన్న పార్టీలలో దేశీయ ముర్పోక్కు ద్రావిడ కళగం (డీఎండీకే)కి 10, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కి 2 స్థానాలు, ఇంకా పలు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.

స్టాలిన్, విజయ్ నామినేషన్ దాఖలు

విజయ్ నేతృత్వంలోని టీవీకే మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తోంది. విజయ్ చెన్నైలోని పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అనే రెండు పట్టణ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. వ్యాసర్పాడిలోని డాక్టర్ అంబేద్కర్ గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీలో రిటర్నింగ్ అధికారి వద్దకు వచ్చిన విజయ్ నామినేషన్ సమర్పించారు. విజయ్‌తో పాటు పార్టీ జనరల్ సెక్రటరీ ఎన్ ఆనంద్, జాయింట్ జనరల్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వంటి సీనియర్ నాయకులు ఉన్నారు.

## 'రైతుల జోలికొస్తే సహించేది లేదు'




మచిలీపట్నం: కూటమి ప్రభుత్వం దళారులను అడ్డుపెట్టుకుని సన్నకారు రైతులను దోచుకుంటుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. బందరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఇద్దరు ఎమ్మార్వోలు, ఆర్డీవో సాంబశివరావు ఆక్వరంగం రైతులను పట్టిపీడుస్తున్నారన్నారు. ఈ రోజు(సోమవారం, మార్చి 30వ తేదీ) ఆక్వారైతు సమస్యలపై జాయింట్ కలెక్టర్‌కు పేర్ని నాని ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా అనంతరం మీడియాతో మాట్లాడారు పేర్ని నాని. 'బందరు మండల పరిధిలోని చిన్న చిన్న రైతులను చెరువులు రిపేర్లు చేయకుండా అడ్డుకుంటున్నారు. రెవెన్యూ యంత్రాంగం మంత్రి కొల్లు రవీంద్ర ఏజెంట్లకు సహకరిస్తున్నారు. వందల ఎకరాల రైతులకు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. ఎకరా రెండు ఎకరాల రైతులపై ఆంక్షలు విధిస్తూ వికృత సంస్కృతికి రెవిన్యూ సిబ్బంది పాల్పడుతున్నారు. ఎకరం రిపేరుకు 50,000 బోరు వేసేందుకు మరో 50 వేలు వసూలు చేస్తూ ఆక్వా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పెదపట్నం కానూరు గ్రామాలలో యథేచ్ఛగా మడ అడవులను చెరువులుగా తవ్వుకుంటుంటే పట్టించుకోవడం లేదు. కోన గ్రామంలో 83 సెంట్ల రైతును రికార్డులు చూపించమంటూ ఆర్డీవో నా నా హైరానా చేశారు. రైతు చెరువును పూడ్చమని ఆదేశించడం ఏంటి?, ముడుపుల మాయలో బందరు ఆర్డిఓ ఎమ్మార్వోలు రైతులపై అగత్యాలకు పాల్పడితే సహించబోం' అని హెచ్చరించారు.

## ఎంతరాత్రి వరకైనా సరే ఆస్తి పన్ను వసూలు చేయాల్సిందే - షాద్ నగర్ మున్సిపాల్ కమిషనర్ అధికారులకు హుకుంజారీ.

ఆస్థి పన్ను వసూల్ కోసం ఇళ్లకు వెళ్లిన అధికారులకు సవా లక్షా ప్రశ్నలతో ముచ్చెమటలు పట్టిస్తున్న ఆస్తిపన్నుదారులు. కాలనీలో ఏం అభివృద్ధి చేశారని ఆస్తిపన్ను వసూలుకు వచ్చారని అధికారులను నిలదీస్తున్న ప్రజలు.

ఆస్తి పన్ను వసూలుకు సమయపాలన లేదా.... అప్పులోల్లా రాత్రిపూట వచ్చారని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు. సమయపాలన లేకుండా ఆస్తిపన్ను వసూలు కోసం వెళ్లిన అధికారులు, సిబ్బందికి ఎదురవుతున్న చేదు అనుభవాలు. మార్చి 31వ తేదీ లోపు ఆస్తి పన్ను వసూలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలతో రాత్రి,పగలనకా వసూళ్లకు వెళ్లిన అధికారులు సిబ్బంది.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఎంత రాత్రి అయినా సరే ఆస్తిపన్ను వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో కిందిస్థాయి అధికారులు, సిబ్బందికీ షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో చేదు అనుభవాలు ఎదురైనట్లు తెలిసింది. ఏడాది ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనుండటంతో ప్రభుత్వ ఆదేశాలను సారం మున్సిపల్ అధికారులు ముమ్మరంగా ఆస్తిపన్ను వసూళ్లకు దిగారు. మార్చ్ 31 ఒక్క(చివరి ) రోజే గడువు ఉండటంతో రాత్రి పగలనకా కాలనీలు, బస్తీల్లో ఆస్తి పన్ను వసూలుకు వెళ్లిన అధికారులను ఆస్తిపన్నుదారులు కాలనీలో ఏం అభివృద్ధి చేశారని సమయపాలన లేకుండా ఆస్తిపన్ను వసూలుకు వచ్చారని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూలుకు వెళ్లిన కొందరు సిబ్బందికి ప్రజల నుంచి అనేక చేదు అనుభవాలు ఎదురైనట్లు కొందరు సిబ్బంది వాపోయారు. ఆస్తిపన్ను వసూలే టార్గెట్ గా విధులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో బిల్ కలెక్టర్లు, కింది స్థాయి సిబ్బంది ఒకవైపు కమిషనర్ ఒత్తిడి... మరోవైపు ప్రజల నుంచి ఎదురయ్య చేదు అనుభవాలతో తీవ్ర ఒత్తిడికీ గురవుతున్నారు. ఆదివారాలు, సెలవు దినాల్లో కూడా విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నయని కొందరు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్తిపన్ను వసూలు చేయాల్సిందే... ఎవ్వరు కూడా ఎలాంటి సెలవులు, పండుగలు ఇతర ఈ కార్యాలకు వెళ్ళేది లేదని కమిషనర్ తీవ్రమైన వత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంట్లో కుటుంబ సభ్యులకు ఏ బాధ వచ్చినా కూడా సెలవు పై వెళ్లలేని దుస్థితి నెలకొందని కొందరు ఉద్యోగులు వాపోయారు. ఆశపన్ను వసూలు కోసం ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి వరకు ఎంత సమయం పడుతుందో.... ఎప్పుడు ఇంటికి వెళ్తాము తెలియని పరిస్థితులు నెలకొన్నాయని సిబ్బంది విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఆస్తిపన్ను వసూళ్లకు ఎలాంటి సమయపాలన లేదా...? అప్పులు ఇచ్చినోళ్ళలా ఆస్తి పన్ను కోసం ఇల్ల చుట్టూ తిరుగుతున్నారని ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మా బస్తీలు, కాలనీలో ఏం అభివృద్ధి చేశారని రాత్రిపూట ఆస్తి పన్ను వసూళ్లకు వచ్చారని అధికారులు సిబ్బందిని ప్రజలు నిలదీసినట్లు సమాచారం. ఈ పని ఒత్తిడితో ఉద్యోగం కొనసాగించడం కష్టంగా మారిందని, అనారోగ్యాలపాకు గురవుతున్నట్లు కొందరు ఉద్యోగులు వాపోతున్నారు. ఈ పనివత్తిడితో సమయానికి భోజనం చేయకపోవడమే కాకుండా కనీసం చాయ్, నీళ్లు తాగలేని పరిస్థితితులు నెలకొన్నాయి. అదనంగా పని చేసినప్పటికీ ఎలాంటి అదనపు జీతం లేదా అలవెన్స్‌లు ఇవ్వడం లేదని, పెట్రోల్ సౌకర్యం కూడా కల్పించకపోవడంతో ఖర్చులు తమపై పడుతున్నాయని కొందరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరామ నవమి పండుగ రోజున కూడా టాక్స్ కలెక్షన్ల కోసం తిరగాల్సి వచ్చిందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లి వసూళ్లు చేయాల్సి రావడం వల్ల ప్రజలకు కూడా అసౌకర్యం కలుగుతోందని తెలిపారు.గత మూడు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని, మండుటెండల్లో కూడా ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేయాల్సి వస్తోందంటున్నారు.

## మహిళల కోటాపై కదలిక



వచ్చే నెలలో జనగణన తొలి దశ ప్రారంభం కాబోతుండగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, అందరూ చాన్నాళ్లుగా ఎదురుచూస్తున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలకు సంబంధించిన పనులు ప్రారంభం కావాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగ్గది. ఈ రెండింటికీ 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటారు. వాస్తవానికి 2023లో మహిళా కోటా బిల్లును ఆమోదించినప్పుడు ఆ మరుసటి సంవత్సరంలో జరిగే లోక్‌సభ ఎన్నికలకే దాన్ని వర్తింపజేయాలని విపక్షాలు కోరాయి. కానీ 2026 జనగణనకు ముందుగా ఇది సాధ్యంకాదని అప్పట్లో కేంద్రం చెప్పింది. నియోజకవర్గాల పునర్విభజనకూ దీన్నే కారణంగా చూపింది. ఈ హఠాత్ పునరా లోచనకు గల కారణమేమిటో కేంద్రం వివరించలేదు. అలాగే మహిళల కోటా నిర్ణయంలో ఎలాంటి విధానాన్ని అనుసరిస్తారన్నది కూడా చెప్పలేదు. వీటికి సంబంధించిన విధి విధానాలు పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో మాత్రమే తెలిసే అవకాశం ఉంది. పునర్విభజన ప్రక్రియపై రాజకీయ పక్షాల మధ్య స్పర్థలున్నా మహిళల కోటా విషయంలో అన్ని పక్షాలూ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయి. అయినా ఆ చట్టం అమలు వాయిదా పడింది. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలూ, మనకన్నా వెనకబడివున్న దేశాలూ కూడా మహిళలకు దశాబ్దాల క్రితమే చట్టసభల్లో కోటా ఇచ్చి గౌరవించాయి. రువాండాలో రాజ్యాంగం ప్రకారం 30 శాతం కాగా, ఆచరణలో దాదాపు 64 శాతం మంది మహిళలున్నారు. క్యూబాలో 55.7 శాతం, ఫ్రాన్స్, అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, బొలివియా, మెక్సికోల్లో 50 శాతంవరకూ రిజర్వేషన్‌లున్నాయి. నేపాల్‌లో 33 శాతం కోటా అమలవుతోంది. మన ఎంపీల్లో మహిళలు 14 శాతం మించిలేరు. ఈ గణాంకాలు గమనిస్తే మనం ఎంత వెనకబడి ఉన్నామో అర్థమవుతుంది. ఈ ఏడాది జనగణన ప్రక్రియ మొదలైనా, తుది గణాంకాలకు ఏడాది పడుతుంది. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 8 దశాబ్దాలు కావస్తున్నా జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు కోటా దక్కలేదు. ఇంకా ఆలస్యం చేయొద్దనుకోవటం మంచి నిర్ణయమే. అయితే నియోజకవర్గాల పునర్విభజన వివాదాస్పదం అయ్యే అవకాశం ఉంది. జనాభా ప్రాతిపదికన పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల సంఖ్య నిర్ణయించటమే ఇందుకు కారణం. 2011 గణాంకాలను ప్రాతిపదికగా తీసుకోవటంవల్ల లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ 816కు ఎగబాకుతాయనీ, ఇందులో 273 స్థానాలు మహిళలకు లభిస్తాయనీ ఒక అంచనా. 2029 సార్వత్రిక ఎన్నికలకు దీన్ని వర్తింపజేస్తారు. తెలంగాణలో ఇప్పుడున్న 17 ఎంపీ స్థానాలు 26కు... 119 అసెంబ్లీ స్థానాలు 182కు పెరుగుతాయంటున్నారు. ఏపీకి ఇప్పుడున్న 25 ఎంపీ స్థానాలు దాదాపు 38కి, ప్రస్తుత 175 అసెంబ్లీ స్థానాలు 263కి చేరుతాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాదిన మహిళలు చదువుల్లో, వృత్తి ఉద్యోగాల్లో ముందుండటం, కుటుంబ నియంత్రణ వంటి కారణాలవల్ల జనాభా పెరుగుదల రేటు తగ్గింది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్‌కన్నా కొంత ఎక్కువ కాగా... ఆరు దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు అధికం. జనాభా ప్రాతిపదిక కాక, రాష్ట్రాల్లోని స్థానాలపై కొంత శాతం అధికంగా సీట్లిచ్చే విధానం ఉండాలని తమిళనాడు సీఎం స్టాలిన్ సూచిస్తున్నారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం ఉండాలన్న రాజ్యాంగ అధికరణానికి ఇది విరుద్ధం.

దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. కానీ జనాభారీత్యా యూపీ ఓటరు ఓటుకుండే విలువకన్నా తమిళనాడు లేదా కేరళ ఓటరు విలువ ఎక్కువుంది. ఈ వ్యత్యాసం కొనసాగనీయటం సమర్థనీయ మేనా అన్న సందేహం తలెత్తుతుంది. ప్రతి జనగణన తర్వాత దేశంలో నియోజకవర్గాల పునర్విభజన జరగాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నా, ఇందులో ఇమిడివున్న సమస్యలను పసిగట్టి గత పాలకులందరూ వాయిదాల్లో గడిపారు. 2000 సంవత్సరం వరకూ స్తంభింపజేస్తూ 1976లో... దాన్ని 2026 వరకూ పొడిగిస్తూ 2001లో రాజ్యాంగ సవరణలు తెచ్చారు. మొత్తానికి ఈ భారం ప్రస్తుత పాలకులపై పడింది. ఎవరికీ అన్యాయం జరగకుండా, ఉత్తర--దక్షిణాల వ్యత్యాసం రాకుండా సమస్యను పరిష్కరించగలిగితే దేశ సమైక్యతకు అది దోహదపడుతుంది.

## గాలి గూడెంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం ముఖ్య అతిథిగా చౌదరిగూడెం. మండలం,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సలేంద్రంపల్లి రాజు ......



మార్చి 30 (లోకల్ గైడ్):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహప్రవేశ కార్యక్రమాలు మండల వ్యాప్తంగా జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ అనేక గృహాలు ప్రారంభమవుతూ లబ్ధిదారుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి.ఈ సందర్భంగా గాలి గూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారు కృత్రా మోని అంజలి (భర్త: జంగయ్య జగన్) గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సలేంద్రంపల్లి రాజు సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరై గృహాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సలేంద్రంపల్లి రాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి గూడు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. మండలంలో ఇంకా పూర్తికాని ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు.ప్రతి రోజు గృహప్రవేశాలకు హాజరవుతున్నానని, లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ఆయన తెలిపారు. నిరుపేదల పక్షాన ఎప్పుడూ నిలిచేది కాంగ్రెస్ పార్టీనే అని, గతంలో కూడా ఇళ్లను



అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని, భవిష్యత్తులో కూడా ఇదే ధోరణి కొనసాగుతుందని అన్నారు.అలాగే రేషన్ కార్డులు, రోడ్లు, వీధి దీపాలు, బస్సు సౌకర్యాలు వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యంగా చౌదరిగూడెం మండలానికి అధికంగా ఇండ్ల కేటాయింపులో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, గాలి గూడెం సర్పంచ్ స్వప్న, జక్కని రవికుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.ఎలుకగూడెం సర్పంచ్ సి. బందయ్య, కాసులబాధ సర్పంచ్ కుమార్, లచ్చంపేట సర్పంచ్ భర్త వి. రాములు, గాలి గూడెం మాజీ సర్పంచ్ యాదయ్య, వెంకట్ రాములు, మల్లేష్, వీరన్నపేట్ మాజీ సర్పంచ్ సలీం భాయ్, కాసుల బాధ రాజేష్ ఎల్కిచర్ల శ్రీను లింగం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని

కురవి పోలీసుల





లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కేంద్రములో .హెల్మెట్ ప్రాముఖ్యతపై కురవి పోలీసుల ప్రత్యేక ప్రచారం రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న అవగాహన కార్యక్రమం కురవి మండలంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కురవి పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, రోడ్డు నిబంధనలు పాటించడం వల్ల జరిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించేందుకు ఆటోకు మైక్ ఏర్పాటు చేసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కురవి మండలాన్ని రోడ్డు ప్రమాదాలు లేని సురక్షిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న కురవి పోలీసులు ఈ తరహా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా పోలీసులు చూపుతున్న చొరవ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

## పేట బార్ లో మళ్ళీ అదే టీం విజయం



నారాయణపేట మార్చి 30:(లోకల్ గైడ్ న్యూస్): నారాయణపేట బార్ అసోసియేషన్




ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో మళ్లీ అదే పాత టీం విజయం సాధించింది. అధ్యక్షుడుగా దామోదర్ గౌడ్ రాజేశ్వర్ గౌడ్ పై 6 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు.ఉపాధ్యక్షుడుగా. నందు నామాజీ శివరాజ్ పై 9 ఓట్లతో గెలిచారు.ప్రధాన కార్యదర్శి గా చెన్నారెడ్డి రఘువీర్ యాదవ్ పై 23 ఓట్లతో గెలిచారు.సహాయ కార్యదర్శిగా అమెరొద్దీన్ వాహబ్ పై 37 ఓట్లతో విజయం సాధించారు.వరుసగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా నందు నామాజీ 8వ సారి విజయం సాధించారు.

## ప్రజావాణికి 45 ఫిర్యాదులు
## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట మార్చి 30:(లోకల్ గైడ్ న్యూస్):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం:
## ఈగల్ టీం ఎస్సై పరమేశ్వర్




నారాయణపేట మార్చి 30(లోకల్ గైడ్ న్యూస్)::డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దామని ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ అన్నారు.ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాగనూరు మండల మండల అశోక్ బాబు , మాగనూర్ తహసిల్దార్ సురేష్ ఎంపీడీవో శ్రీనివాస్ ఎంఈఓ గణేష్ సింగ్. సిడిపిఓ సరోజ మాగనూరు సర్పంచ్ శ్రీ జనార్ధనమ్మ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , గ్రామపంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప ,ఉప సర్పంచ్ పి. రాజు , గ్రామ వార్డు మెంబర్స్, మండల కాంగ్రెస్ బి పార్టీ నాయకులు, ఉపాధ్యాయుల బృందం, గ్రామ ప్రజలు సిద్ధప్ప , లింగయ్య, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ పోలీస్ స్టేషన్ ఖమ్మం..
## రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి: వైరా ఏసీపీ




లోకల్ గైడ్,: వైరా ఖమ్మం జిల్లాప్రజల సహకారం రోడ్డు భద్రతలో కీలకమని వైరా ఏసీపీసారంగపాణి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన “అరైవ్ అలైవ్” ప్రత్యేక కార్యక్రమం ద్వారా”సురక్షితంగా గమ్యం చేరడం” “ప్రాణాలతో ఉండటం” అనే లక్ష్యంతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై బోనకల్ పోలీస్ స్టేషన్ లో సర్పంచులు, వైస్ సర్పంచులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు తీసుకునే జాగ్రత్తలు సురక్షితమైన గమ్యానికి రక్ష అని అన్నారు. కార్యక్రమంలో మధిర రూరల్ సిఐ మధు, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.



## ఏప్రిల్ ఒకటి నుండి
## ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 30. (లోకల్ గైడ్) ఏప్రిల్ ఒకటి నుండి ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ళ నిర్వహణ విషయమై ఇదివరకే జిల్లా అధికారులు, వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన చెప్పారు .అందువల్ల జిల్లా అధికారులందరూ ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ళ నిర్వహణకు సంసిద్ధం కావాలని ఆయన కోరారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఏప్రిల్ 2 న గ్రామసభలు నిర్వహించాలని, అలాగే మున్సిపాలిటీలలో మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనల ప్రకారం గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని చెప్పారు. ఇదివరకు ఆదేశించినట్లు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధి దారుల వివరాలను గ్రామసభలలో చదివి వినిపించాలని, గ్రామసభల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఫోటోలు, వీడియోలతో ప్రజెంటేషన్ ఇవ్వాలని, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు.ప్రజా పాలన పరిధిలోకి రాని పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ఉదాహరణకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులు పొందిన ఉపకార వేతనాల లబ్ధి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి, 6 గ్యారంటీ ల ద్వారా పొందిన లబ్ధి అలాగే ధరణి కింద తిరుమలగిరి సాగర్ మండలాన్ని, భూభారతి కింద దేవరకొండ మండలంలో తీసుకున్న పైలెట్ ప్రాజెక్టును, కనగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద సోలార్ రూఫ్ టాప్ ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సైతం ప్రజలకు తెలియజేయాలని, అందువల్ల గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా వారీగా రూపొందించి వెంటనే సిపిఓ కు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ- వేస్ట్ నిర్వహణ వివరాలు ఇవ్వాలన్నారు.పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి పెండెన్సీ ని తగ్గించాలన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైన దృష్ట్యా రానున్న రెండున్నర నెలలు అత్యంత కీలకమని, అలాగే జూన్ వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, జనగణన, ధాన్యం కొనుగోలు, వంటి ముఖ్యమైన పథకాలను అమలు చేయాల్సి ఉందని, జిల్లా అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అత్యవసరమైతే తప్ప, ఎవరికి సెలవులు ఉండవని స్పష్టం చేశారు.మండల ప్రత్యేక అధికారులు వారి మండలాలలో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో ఖాళీగా ఉండరాదని, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువు మధ్యలో నిలిపి పెళ్లిళ్ల వైపు వెళ్లకుండా ప్రోత్సహించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు సమయంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని, డీఆర్డీఏ, మెప్మా తదితర శాఖలు ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ,అన్ని శాఖలలో పెండింగ్లో ఉన్న ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని అన్నారు.అనంతరం మార్కెటింగ్ శాఖ ద్వారా 2025 -2026రబీ ధాన్యం కొనుగోలుపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.జిల్లా ముస్లిం ఉద్యోగుల టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.27 వ జాతీయ సీనియర్ చెవిటి క్రీడల ఛాంపియన్షిప్ పోటీలలో మెడల్స్ పొందిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు.కాగా సోమవారం నాటి ప్రజావాణికి మొత్తం 126 ఫిర్యాదులు రాగా,రెవెన్యూ శాఖకు 69,ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , చండూర్ ఆర్డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా అధికారులుహాజరయ్యారు.

## పిల్లల మొహం లో ఆనందం
## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి30(లోకల్ గైడ్ న్యూస్): చదువుకునే పిల్లల్లో ఆనందాన్ని చూడొచ్చుని వరంగల్ సీపీ తెలిపారు. సోమవారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని గుంటూరు పల్లి మండల ప్రాథమిక పాఠశాల యందు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు కమిషనర్ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ సామాగ్రి యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనేది పోలీసు, వివిధ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జరుగుతుందని ఆ యొక్క కార్యక్రమంలోనే భాగంగా స్కూలు బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి తప్పనిసరిగా స్కూల్లో చేర్పించాల్సిన అవకాశం ఉందని తెలిపారు. అందులో భాగంగానే వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కొరకు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కుటుంబాలలోని పిల్లలకు సరైన విద్యా అవకాశాలు లేకుండా ఉన్న 120 మంది బాలలను గుర్తించి వారిని అందర్నీ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది అన్నారు. ఈ పిల్లలకు సరైన విద్య అందుటకు కు ప్రత్యేకమైన టీచర్స్ ను యూనిఫాం, బుక్స్ బ్యాగులు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఇందుకుగాను పోలీసు విభాగాన్ని , ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగాన్ని ,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వారినిఅభినందించరు.అంతేకాకుండా హాజరైన పిల్లలతో ముఖాముఖి నిర్వహించి మీరు ఏం చదువుతున్నారు ఎటువంటి లక్ష్యాలను మీరు సాధిస్తారు అని పిల్లలతో మాట్లాడడం జరిగింది అన్నారు. తద్వారా పిల్లలను సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు రక్షణ, భద్రతతో పాటు వారికి విద్య అందించడం అనేది చట్టప్రకారం ముఖ్యమని సరైన విద్యను అందించినప్పుడే పిల్లల మొహంలో చిరునవ్వును చూడొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో హాజరైన వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల రక్షణ సంరక్షణ విషయంలో అందరం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందు అడిషనల్ డీసీపీ చీ. రవి మాట్లాడుతూ ఇటుక బట్టీలో ఓనర్లు గాని ఇతరులు గాని ఎవరైనా పిల్లల్ని పనిలో పెట్టుకున్నట్లైతే జీవనల్ జస్టిస్ యాక్టివ్ చట్టాల ప్రకారం శిక్ష పడుతుందని సూచించారు ఇటుకాబట్టి లా ఓనర్లు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్,సుధాకర్ గుంటూరు పల్లి సర్పంచి శ్రీకాంత్, ఉపసర్పంచి దండ నరేష్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ,ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ ,ఎర్ర శ్రీకాంత్, కుమ్మరి రవికుమార్, ఐ జె ఎం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వసుధ, డిసిపిఓ ఉమా షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష తో పాటు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హాజరైన 120 మంది పిల్లలకు ఎడ్యుకేషన్ కె ఐ టి ఎస్, యూనిఫామ్ ఇతర సామాగ్రిని అందించడం జరిగింది అన్నారు.




## తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ సర్పంచులు ,
## ఉప సర్పంచ్లు , మున్సిపల్ కౌన్సిలకు అభినందన సన్మానం మహోత్సవ కార్యక్రమం

ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం మధుర నగర్ శ్రీ గోకుల కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో ఖమ్మం జిల్లాలోనే యాదవ సర్పంచులు , ఉప సర్పంచ్లు మరియు మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ లకు తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యాదవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణ యాదవ్ పాల్గొని మాట్లాడారు . విజయం సాధించిన ప్రజా ప్రతినిధుఅందరికీ శుభాకాంక్షలు తెలిపారు . తమ తమ గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేసుకొని రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా సంఘం జిల్లా కార్యదర్శి, వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య వ్యవహరించారు . అతిథులుగా బీసీ సంఘం నేతలు ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్, గుండాల(ఆర్జెసి) కృష్ణ , గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్ , ఆర్క హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ బిశం వెంకటేశం యాదవ్ , తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మేకల సుగుణ రావు యాదవ్, జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , బిఆర్ఎస్ నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, మహిళా జిల్లా కార్యదర్శి ముక్కాల కమల యాదవ్ ,జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి. మలీదు హైమావతి , మాజీ ఎంపీపీ బండి సత్యం , యాదవ సంఘం ప్రముఖులు చావలి నాగరాజు యాదవ్, చిత్తూరు శ్రీనివాసరావు యాదవ్ , ఆలా ప్రసాద్ యాదవ్ , ఎరగోర్ల రామారావు యాదవ్ , చావలి రామరాజు యాదవ్ , ఎర్రబోయిన గోవింద రావు యాదవ్ , పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్ , మాయర గంగయ్య యాదవ్ , పెరుగు వెంకటరమణ యాదవ్ , సర్పంచులు బట్ట అంజన్ బాబు, ఖమ్మంపాడు , దూదిపాల రాంబాబు (సత్తుపల్లి కౌన్సిలర్) , సింగాల బిక్షం యాదవ్ , దొంగల తిరుపతిరావు యాదవ్ , పోదేటి లింగరాజు యాదవ్ ,చింతలచెరువు కోటేశ్వరరావు, పెద్ద బీరెల్లి,తెల్లబోయిన నాగేశ్వరరావు, ( అల ఎాడ ఁ ) బటు నరసింహారావు,తోటకూర వీరబాబు, జవ్వాజి నాగరాజు, ధనియాకుల వీరస్వామి, యాదాల నాగేశ్వరరావు,అమరబోయిన వీరబాబు, పోతురాజు పురుషోత్తం, మీగడ కన్నయ్య, దాసరి వెంకన్న, బత్తుల వీరస్వామి(చేగుమ్మ సర్పంచ్), బుర్ర కృష్ణ (తురకగూడెం సర్పంచ్), రాసాల మోహన్ రావు, ఆవుల నరసింహారావు, బసవపురం సర్పంచ్, లోయ ఉపేందర్, నరసింహపురం సర్పంచ్ ,దొడ్డ వీరబాబు, ఉప సర్పంచ్, జవ్వాజి అశ్విని తాటిపూడి సర్పంచ్ , కొరివి రాంబాబు ముసలమడుగు వైస్ సర్పంచ్ , ఓపెన్ బోయిన అచ్చయ్య పాతర్లపాడు సర్పంచ్, చిన్ని కృష్ణయ్య మర్లపాడు సర్పంచ్ , పరశురాముడు లింగన్నపాలెం సర్పంచ్ , గోరంట్ల శ్రీదేవి వైరా కౌన్సిలర్ , రాచబంటి బలరామయ్య వైరా కౌన్సిలర్ , వాకదాని శ్రీనివాసరావు ఉపసర్పంచ్ , గుమ్మ స్వరూప ఉపసర్పంచ్, సిహెచ్ నరసింహారావు ఉపసర్పంచ్,తదితర యాదవ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .




## మృతుని కుటుంబానికి సహాయం



తొర్రూర్ (లోకల్ గైడ్ )మండలం లోని పత్తే పురం గ్రామానికి చెందిన పూజారి సాయిలు(76) అనారోగ్య సమస్యల వల్ల ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి, మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి 25కేజీల బియ్యం, మరియు 3000 రూపాయల నగదుని బాధిత కుటుంబానికి అందజేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఫత్తేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, ఉప సర్పంచ్ కొండా సతీష్,ఫతేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇట్టే ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గూడెల్లి రూపావతి యుగంధర్, పల్లె సాయిలు, జమ్మల యాకన్న, ఠాకూర్ రాంసింగ్, సీనియర్ నాయకులు ఇట్టే నాగిరెడ్డి, నలమాస సమ్మయ్య, ఇట్టే మహేందర్ రెడ్డి, ఏనుగంటి రమేష్, జూకంటి వెంకన్న,పసునూరి వెంకటరెడ్డి, ఇట్టే మాసిరెడ్డి, చల్లగొల్ల అశోక్ ,యాకూబ్ రెడ్డి ,ఎర్ర గొర్ల సుమంత్ , కొండా శ్రీను.. వారితో పాటు మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి,వల్లంల వెంకటేశ్వర్లు, జక్క రామ్ రెడ్డి, వేర్పుల హరీష్ , చీరబోయిన కృష్ణ యాదవ్, అబ్బనపురి వెంకట చారి,యర్రం రాజు,నడిగడ్డ మధు,తదితరులు పాల్గొన్నారు.

## నాంచారి మడూర్ స్టేజ్ వద్ద బస్సులు
## ఆగుట గురించి డిపో మేనేజర్ కు వినతి పత్రం



తొర్రూర్ (లోకల్ గైడ్ ) మండలం లోని నాంచార మడూరు గ్రామం లో తొర్రూర్, ఖమ్మం,సూర్యాపేట, హన్మకొండ,బస్సులు ఆగాలని తొర్రూర్ డిపో మేనేజర్ కు వినత పత్రం అందజేయడం జరిగినది. నాంచారి మడూర్ గ్రామ సర్పంచ్ బంగారు రమేష్ మాట్లాడుతూ. మా గ్రామంలోకి చుట్టుపక్కల మండలాల నుండి నాంచారి మడూర్ కు వ్యాపార, అవసరాల నిమిత్తం వివిధ గ్రామాల నుండి వచ్చి వెళుంటారు. వరంగల్, హన్మకొండకు వెళ్లడానికి ప్రజలు నాంచారి మడూరు కు వస్తారు. కావున ఎలక్ట్రానిక్ ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపుట గురించి తొర్రూర్ డిపో మేనేజర్ కు రిక్వెస్ట్ స్టాప్ పెట్టాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు సభ్యులు దీ కొండ శ్రీనివాస్, ఆరో వార్డు సభ్యులు మంద గణేష్, ఏడో వార్డు సభ్యులు గిద్దె నీరటి జీవన్,నాంచారి మడూర్ ప్రజలు సీనియర్ జర్నలిస్టు ఆకుతోట యాకన్న, మంద యాకమల్లు, దానం భరత్,మేకల మధు,నలమాస శంకర్, ప్రవీణ్ రవీందర్, రమేష్, నల మాససంపత్, మడి పెద్దియశ్వంత్ పరమేష్, అశోక్ వినీత్, విజయ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\